# ముక్కంటి సేవలో ఏపీఈఆర్సీ ఛైర్మన్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం ఏపీఈఆర్ సీ ఛైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈవో సతీష్ మాలిక్, టెంపుల్ ఇన్స్ పెక్టరు హరిబాబు యాదవ్, ఛైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 15, ఫిబ్రవరి 2024 8పేజీలు


## దొంగ ఓటర్లను అరికట్టండి- ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

### దొంగ ఓటర్లకు నిలయమైన పి ఎల్ ఆర్ కన్వెన్షన్ సెంటర్ ను వెంటనే సీజ్ చేయాలి

### అఖిలపక్ష నాయకులు డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి ఉప ఎన్నికలలో దొంగ ఓట్లతో ఎంపికైన ఎమ్ పీ ఎన్నికను రద్దు చేసి దొంగ ఓటర్లకు నిలయమైన పిఎల్ఆర్ కన్వెన్షన్ సెంటర్ ను సీజ్ చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈరోజు ఉదయం 10 గంటలకు బైరాగి పట్టెడ గంధం నేనిశివయ్య భవన్ లో దొంగ ఓటర్లను అరికట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో రౌండ్టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాగంటి గోపాల్ రెడ్డి, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, ఆర్ పి ఐ రాష్ట్ర అధ్యక్షుడు పి అంజయ్య హాజరయ్యారు. రౌండ్ టేబుల్ సమావేశంలో వీరు మాట్లాడుతూ తిరుపతి ఉప ఎన్నికలలో దొంగ ఓట్ల వ్యవహారంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రత్యక్ష పాత్ర ఉందని ఎన్నికల కమిషన్ ను అధికారులను వైసీపీ మంత్రులు చెప్పే విధంగా నడుచుకోవడం వల్లనే 30 వేల మందికి పైగా వివిధ ప్రాంతాల నుండి బస్సులలో తరలించి పి ఎల్ ఆర్ కన్వెన్షన్ సెంటర్ నిలయంగా చేసుకొని దొంగ ఓట్లు వేపించారని దుయ్యబట్టారు. ఆనాడు కమ్యూనిస్టులు అన్ని రాజకీయ పార్టీలు అడ్డుకున్న పోలీస్ యంత్రాంగం అధికార పార్టీకి దాసోహపడి పనిచేయడం వల్లనే ఈరోజు సస్పెండ్ కావడం జరిగిందని అన్నారు. తిరుపతి కార్పొరేషన్ ఎన్నికలు రౌడీయిజంతో ఒకే వర్గం పోలీస్ అధికారులు నియమించుకొని అన్ని రాజకీయ పార్టీలను భయభ్రాంతులను చేసే విధంగా కార్పొరేషన్ ఎన్నికల కూడా జరిగాయని ఆ ఎన్నికల్లో అవకతవకలు జరిగిన విషయాన్ని ఎన్నికల పరిశీలకులు సిద్ధార్థ జైన్ ఎలక్షన్

2

## గ్రామీణ భారత్ బంద్ జయప్రదంకు ఏఐటీయూసీ సమావేశం

### 16 న బంద్ జయప్రదంకై తిరుపతిలో బైక్ ర్యాలీ

విశాలాంధ్ర -తిరుపతి : ఫిబ్రవరి 16వ తేదీ పారిశ్రామిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదం కై జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ రైతు సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపును జయప్రదం చేయడం కోసం ఏఐటియుసి సన్నాహాత సమావేశాన్ని బైరాగి పట్టెడ లో గల గంధమనేని శివయ్య భవన్లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామానాయుడు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ రెండవ దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మేస్తున్నారు కార్మిక చట్టాలను మార్చి పెట్టుబడిదారులకు ఉపయోగపడే చట్టాలు తీసుకువస్తున్నారు ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తున్నారు కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి ఐసిడిఎస్ కు నిధులు తగ్గిస్తున్నారు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మే ప్రయత్నం చేస్తున్నారు అందుకోసం కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతికటిద్దాం - మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటిద్దాం అంటూ ఫిబ్రవరి 16వ తారీఖున జరిగే పారిశ్రామిక సమ్మె - గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని అందుకోసం రేపు తిరుపతిలో సాయంత్రం నాలుగు గంటలకు పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద నుండి తిరుపతి నగరంలో బైక్ ర్యాలీ ద్వారా విస్తృత ప్రచారానికి ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించిందని ఆ నిర్ణయాన్ని అమలు చేయడంలో భాగంగా ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ పారిశ్రామిక సమ్మెను గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయవలసిన అవసరం ప్రతి ప్రజా సంఘం పై ఉందని అందుకోసం విస్తృత ప్రచారానికి అన్ని నియోజకవర్గాల్లో కరపత్రాలు పంపిణీ రౌండ్ టేబుల్ సమావేశాలు సన్నాహక సమావేశాలు జరిగాయని ఈ బందుకు అన్ని రాజకీయ పార్టీల సపోర్టు కూడా ఉందని ప్రజల మద్దతు కూడగట్టి విస్తృత ప్రచారానికి అందరం కూడా ప్రయత్నం చేయాలి అని వారు కోరారు ఏఐటియుసి నగర ప్రధాన ఎన్ డి రవి సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథములు మాట్లాడుతూ ప్రజానీకం మద్దతు కూడగట్టాలని అన్ని ప్రజా సంఘాల సపోర్టు కూడా మనం తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర

2లో

# పారిశ్రామిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## - వర్చువల్ ప్రారంభోత్సవంలో పరిశ్రమల శాఖ మంత్రి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేస్తోందని, పారిశ్రామిక అభివృద్ధే లక్ష్యంగా సింగిల్ విండో ఏర్పాటుతో పరిశ్రమలకు కావాల్సిన అనుమతులను సకాలంలో అందజేస్తూ పారిశ్రామిక వేత్తలకు తోడ్పాటునిస్తూ ఉందని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. పరిశ్రమల శాఖ, విజయవాడ సచివాలయం నుంచి పరిశ్రమల శాఖ మంత్రి రాష్ట్రంలోని పలు నూతన పరిశ్రమలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు వివిధ పారిశ్రామిక వేత్తలతో, సంబంధిత కార్యదర్శులు, అధికారులతో కలిసి బుధవారం వర్చువల్ విధానంలో చేపట్టగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుంచి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ చంద్ర శేఖర్, తిరుపతి స్పెషల్ జోన్ అధికారి విజయ రత్నం, సంబంధిత పరిశ్రమల ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ మంత్రి మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 నిర్వహించడం ద్వారా పలు ఎంవోయూ ప్రాజెక్టులు వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పలు పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల భూమి పూజ శిలాఫలకాల ఆవిష్కరణ, ప్రారంభం వర్చువల్ గా చేపట్టడం జరిగిందని పారిశ్రామిక వేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాళహస్తి ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో నాయుడుపేట స్పెషల్ జోన్ లో ఆదిత్య బిర్లా గ్రూప్ వారు రూ.1198 కోట్లతో ఏర్పాటు చేయబోతున్న కార్బన్ బ్లాక్ తయారీ యూనిట్ ద్వారా 250 మందికి ఉపాధి కలగనున్నదని, హెల్లా ఇన్ఫ్రా మార్కెట్ ప్రైవేట్ లిమిటెడ్ వారు రూ.350 కోట్లతో ఏర్పాటు చేయబోతున్న కంపెనీ ద్వారా పివిసి పైప్స్ అండ్ ఫిట్టింగ్స్ తయారీ ద్వారా 350 మందికి ఉపాధి కలగనున్నదని వెల్లడించారు. అలాగే వైజాగ్ - చెన్నై కారిడార్ శ్రీకాళహస్తి - చిత్తూరు సౌత్ క్లస్టర్ స్టార్ట్ అప్ ఏరియా ప్రాజెక్ట్ విలువ రూ. 423 కోట్లతో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, పవర్ సప్లై తదితర ఏర్పాటుతో అభివృద్ధి పరచడం కొరకు భూమి పూజ శిలా ఫలకాల ఆవిష్కరణను మంత్రి వర్చువల్ విధానంలో భూమి పూజ చేశారని ఇది ఎంతో హర్షణీయం అని తెలిపారు. ఎంఎస్ఎంఈ లకు ఎప్పటికీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## పిఎం విశ్వకర్మ రిజిస్ట్రేషన్ల పై ప్రత్యేక దృష్టి: కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: పి.ఎం.ఈ.జి.పి రుణాలను, ఉద్యమ్ 2023-24 లక్ష్యాల మేరకు సకాలంలో గ్రౌండింగ్ చేయాలని, సింగిల్ విండో లో పరిశ్రమలకు ప్రభుత్వం త్వరిత గతిన అనుమతులు మంజూరు చేస్తోందని, అధికారుల వద్ద పెండింగ్ ఉండరాదని తిరుపతి జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లో పరిశ్రమల శాఖ, ఏపీఐఐసి, విసిఐసి, తిరుపతి స్పెషల్ జోన్ లలో పరిశ్రమలకు సంబందించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఎంఎస్ఎంఈ అమలు లో పురోగతి బాగుందని తెలిపారు. అలాగే పి.ఎం.ఈ.జి.పి రుణాలను, ఉద్యమ్ 2023-24 లక్ష్యాల మేరకు సకాలంలో గ్రౌండింగ్ జరిగేలా అధికారులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని, సింగిల్ విండోలో పరిశ్రమలకు ప్రభుత్వం త్వరితగతిన అనుమతులు మంజూరు చేస్తోందని తెలిపారు. పరిశ్రమలకు సంబంధించిన భూముల పెండింగ్ అంశాల పై ప్రత్యేక శ్రద్ధ వహించి ఫాలో అప్ చేయాలని సూచించారు. పిఎం విశ్వ కర్మ అప్లికేషన్ల రిజిస్ట్రేషన్ల పై ప్రత్యేక దృష్టి సారించి పురోగతి సాధించాలన్నారు. ప్రతినెలా ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి) సమీక్ష కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ఏర్పేడు మండలం మాధవమాల కింద వుడ్

2లో

## విద్యార్థులు పరిశోధనల వైపు మక్కువ చూపాలి: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: విద్యార్థులలో విజ్ఞానశాస్త్ర పరంగా వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడం చాలా అవసరమని, ఉపాధ్యాయులు దీనిని గమనించి విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ తెలిపారు.బుధవారం చిత్తూరు పిఈఎస్ పాఠశాలలో జిల్లా స్థాయి ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్. ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నూతన ఆలోచనలు, వాటి సాఫల్యతకు ఊతమిచ్చే ఉద్దేశంతో భారత ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఇన్స్పైర్ మనక్ అనే పథకాన్ని ప్రతి ఏటా కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ జిల్లా స్థాయి కార్యక్రమం ఈ నెల 14 నుండి 16 వరకు చిత్తూరు పిఈఎస్ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా 10 నుండి 15 సంవత్సరాల వయసు గల అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో 6-10 తరగతులు చదువుతున్న విద్యార్థుల్లో సృజనాత్మకత వినూత్న ఆలోచనలను పెంపొందించడం, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం,

2లో

## బంద్ జయప్రదంకు ఏఐటీయూసీ సమావేశం

(మొదటి పేజీ తరువాయి) అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను యావత్తు ప్రజానీకానికి వివరించడం మన కర్తవ్యం గా భావించాలని తిరుపతి ప్రజల సహకారం కూడా మనం కోరాలని ఈ రెండు రోజులపాటు జరిగే ప్రచార కార్యక్రమాల్లో సిపిఐ శ్రేణులు ప్రజాసంఘాల నాయకులు తిరుపతిలో జరిగే కార్యక్రమాలలో భాగస్వాములు కావాలి అని వారు కోరారు.ఈ సమావేశానికి ఏఐటీయూసీ నగర గౌరవ అధ్యక్షులు గోవిందస్వామి సమావేశానికి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్ శ్రీరాములు ఉదయ్ కుమార్ ఎన్ శివ నగర నాయకులు శ్రీనివాసులు బాబు సురేష్ వెంకటేష్ ఆర్ బాల సురేష్ అల్లా బక్షు పద్మనాభ రెడ్డి ప్రమీల మునివేల్ రామ్మూర్తి ఎల్ కె నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దొంగ ఓటర్లను అరికట్టండి- ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

(మొదటి పేజీ తరువాయి) ఏమిని మాత్రం చర్యలు తీసుకోలేదని వాపోయారు. ఎమ్మెల్సీ ఎలక్షన్ ఎన్నికలలో 20వేల ఓటర్లు దొంగ ఓటర్లుగా నమోదు చేసుకొని ఓట్లేస్తే ప్రత్యక్షంగా పట్టుకున్న ఆనాడు ఒకరి పైన చర్యలు కూడా తీసుకోలేదని అన్నారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న వేళ బిజెపి ఎత్తుగడల భాగంగానే తప్పులు కప్పిపుచ్చుకోవడానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మళ్లీ తన గుప్పెట్లో పెట్టుకోవడానికి ఆడుతున్న నాటకమే అని ఇప్పుడు అధికారుల పైన చర్యలు తీసుకోవడం అని తెలిపారు. తిరుపతి నగరంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులు దొంగ ఓట్ల నమోదు పైన కొన్ని వందల అర్జీలు అధికారులకు ఇచ్చిన వారి నిమ్మక నీరెత్తినట్లు వ్యవహరించారు తప్ప దొంగ ఓటర్ల అరికట్టడంలో విఫలమయ్యారని వాపోయారు. తిరుపతి జిల్లాలో దొంగ ఓటర్ల నమోదు ప్రక్రియలో ప్రత్యక్షంగా మంత్రులు ఎమ్మెల్యేలు వాళ్ళ ఆఫీసులో నిలయాలుగా ఏర్పరచుకొని అధికారులు అక్కడికి పిలిపించుకొని దొంగ ఓటర్లు నమోదు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేశారని దొంగ ఓటర్లు నమోదు కారణమైన ప్రజాప్రతినిధుల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో తిరుపతిలో సదస్సులు ఏర్పాటు చేసి అధికార పార్టీకి బుద్ధి చెప్పే విధంగా పోరాటం చేస్తామని రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కందారపు మురళి, సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు శ్రీరాములు, ఎన్ డి రవి, ఎన్ శివ, పద్మనాభ రెడ్డి, రామకృష్ణ ,గోవిందస్వామి ,రామచంద్రయ్య, బండి చలపతి ,ఉదయ్ కుమార్, రామమూర్తి, మునీశ్వర్, ఎల్ కె నాయుడు ,బాల ,అల్లా బాషా, బాబు, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## పిఎం విశ్వకర్మ రిజిస్ట్రేషన్ల పై ప్రత్యేక దృష్టి: కలెక్టర్ లక్ష్మీశ

(మొదటి పేజీ తరువాయి) ఎర్రమరెడ్డి పాలెం, రేణిగుంట మండలం, వెంకటగిరి శారీ ప్రింటింగ్ మరియు డైయింగ్ క్లస్టర్, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై అధికారులు వివరించారు. ప్రింటింగ్ క్లస్టర్ తిరుపతికి గాను రాష్ట్ర స్థాయి ఆమోదం పొంది ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి చంద్ర శేఖర్, తిరుపతి స్పెషల్ జోన్ అధికారి విజయరత్నం తదితరులు పాల్గొన్నారు.

## సోమల తహశీల్దారుకు సన్మానం

విశాలాంధ్ర – సోమల: సోమల మండల తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజును బుధవారం యంఆర్పీయస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందా రామనాథం, మండల అధ్యక్షుడు ప్రభు కుమార్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.ఎస్సీ,ఎస్టీల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని అభ్యర్థించారు. సానుకూలంగా స్పందించిన ఆయన ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తేస్తే ఉన్నాతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు కార్యక్రమంలో మండల కార్యదర్శి మణికంఠ,లోకేష్, గంగాధరం, శివమణి పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వం పెత్తందారీపై తిరుగుబాటు

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దశరధాచారి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యొక్క పెత్తందారీ పోకడలతో, నియంతృత్వ పాలనతో అణచివేతకు గురై తమ మాన ప్రాణాలను కోల్పోయిన బడుగు బలహీన వర్గాలు తమ మనుగడ కోసం అధికార వైసిపి ప్రభుత్వం యొక్క పెత్తందారీపై తిరుగుబాటు ప్రారంభించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జి.దశరధాచారి పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార పగ్గాలు చేపట్టిన దగ్గర నుండి దౌర్జన్యం – దోపిడీ సిద్ధాంతం ఆధారంగా పరిపాలన చేస్తూ, తన రక్తదాహాన్ని తీర్చుకోవడానికి బిసిలను, దళితులను ఊచకోత కోయడానికి కూడా వెనుకాడని జగన్మోహన్ రెడ్డి పెత్తందారీ పాలనకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల నుండి పెద్దయెత్తున తిరుగుబాటు ప్రారంభం అయ్యిందని అని, ఈ క్రమంలోనే శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన ముగ్గురు జెడ్పీటిసిలు, ఒక మాజీ జెడ్పీటిసి ఈరోజు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారని పేర్కొన్నారు. పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకొని బిసి, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు చెందిన నాయకత్వాలను అణచివేసి, పైశాచిక తత్వంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాస్తా అరాచక ఆంధ్రప్రదేశ్ గా మార్చేసిన జగన్మోహన్ రెడ్డికి బడుగులు గుణపాఠం చెప్పడానికి సిద్ధం అయిపోయారని దశరధాచారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిస్సల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు సుబ్రహ్మణ్యం అలియాస్ బుజ్జి, బిసి విభాగం నాయకులు కె. రామచంద్రయ్య, మునిరాజా యాదవ్, బీమాల భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు మణి, గణేష్ పాల్గొన్నారు.

## కాల్వ సమస్యను పట్టించుకోకపోవడంతో ఎండిఓ కార్యాలయం ముందుకు చెత్త తరలింపు

- దళితులపై చిన్నచూపు చూస్తున్న ప్రభుత్వాధికారులుకు నిరసన: బడి.

విశాలాంధ్ర – చంద్రగిరి: దళితులపై చిన్న చూపు చూస్తూ దళితుల సమస్యలు పట్టించుకోని వైకాపా ప్రభుత్వం, అధికారుల తీరుకు నిరసనగా బడి సుధా యాదవ్ మంగళవారం ఎత్తరో చెత్త వెయ్యండ్రా ప్రభుత్వ ఆఫీసు ముందు అంటూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రగిరి మండలం రాయల పురం పంచాయితీ వెంకట పేట దళితవాడలో సుదీర్ఘకాలంగా పట్టిపీడిస్తున్న మురికి నీటి కాలువ వ్యర్థాలు సమస్యను అధికారులు పరిష్కరించడంలో విఫలం అవటంతో ప్రజానాయకుడు పుదిపట్ల సర్పంచ్ బడి సుధా యాదవ్ స్పందించి వినూత్న ఈ కార్యక్రమం నిర్వహించారు. మురికి కాలువలోని వ్యర్థాలును తన సొంత నిధులతో ట్రాక్టర్లోకి ఎక్కించి ప్రభుత్వానికి కనువిప్పు కలిగే రీతిలో అధికారుల కు అర్థమయ్యే విధంగా ఎంపీడీవో కార్యాలయం ముందర వేయడానికి తరలిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు స్టేషన్ ముందర ఆపడంతో కొద్దిసేపు బడి సుధా యాదవ్, పోలీసులకు వాగ్వివాదం చోటు చేసుకొని చెత్త ట్రాక్టర్లను పోలీసులు వెనక్కి పంపించారు. మురికి కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి తాగునీటి భూగర్భ జలాలలో ఇంకిపోవటంతో కిడ్నీ రోగాల బారిన పడి 5 మంది స్థానికులు మరణించారని ప్రస్తుతం ముగ్గురు దయాలసిస్ బారిన పడి చికిత్స చేయించుకుంటున్నారని ఇటీవల ఓ ఆటో కార్మికుని భార్య మృతి చెంది ముగ్గురు ఆడపిల్లల భారంతో ఆటో డ్రైవర్ వీధిన పడ్డారని తెలిపారు. 250 కుటుంబాలు కలిగి సుమారు 800 మంది జనాభా కలిగిన దళిత గ్రామాన్ని ప్రభుత్వం విస్మరించడం శోచనీయం అన్నారు. ఎస్సీ ఎస్టీ మైనారిటీ బడుగు బలహీన వర్గాలపై వైకాపా ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందనటానికి ఇదొక నిదర్శనం అన్నారు. వెంకటంపేట మురికి కాలువపై నాలుగు రోజుల క్రితం అధికారులకు విన్నవించినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో తాను తన మద్దతు దారులతో కలిసి అధికారుల కళ్ళు తెరిపించడానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు బడి తెలిపారు. ఉపయోగకరంగా లేని ప్రదేశాలు, మందు బాబులకు నిలయంగా ఉన్న చోట్ల, ముళ్ళపొదళ్ళు, వైకాపా ప్రభుత్వ మద్దతు దారుల పొలాల వద్ద ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ఏర్పాటు చేసిన తుడా బెంచీలకు వెచ్చించిన కొద్దిపాటి నిధులతో వెంకటంపేట మురికి కాలువ సమస్యను స్థానిక ఎమ్మెల్యే తీర్చలేరా అని విమర్శించారు. వెంకటంపేట గ్రామస్తులు దళిత మహిళలు స్వచ్ఛందంగా పాల్గొని పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి వద్దు వద్దు ఇలాంటి అధికారులు మాకొద్దు వెంకటంపేట మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే మరణించిన వారి కుటుంబాలకు 10 లక్షలు ఎక్స్ గ్రేషియా, డయాలసిస్ చేయించుకుంటున్న వారి కుటుంబాలకు ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం చంద్రగిరి పోలీస్ సిఐ రామయ్య, తాసిల్దార్ జి.మారుతి,ఎంపీడీవో సూర్య సాయి, చంద్రగిరి పంచాయితీ కార్యదర్శి మహేశ్వరయ్య వెంకటంపేట గ్రామంలోని మురికి కాలువను పరిశీలించారు. ఆ గ్రామస్తులు అంబేద్కర్ ఆశయ పోరాట సమితి అధ్యక్షులు బాదూరి ఎల్లయ్య గ్రామస్తులతో కలిసి సమస్యను అధికారులకు వివరించారు. వీలైనంత తొందరలో సమస్యను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. పంచాయతీకి మౌలిక వసతులు కల్పించాల్సిన ఆ గ్రామ సర్పంచ్ వెంకటయ్య అటువైపు కన్నెత్తి చూడకపోవటంతో గ్రామస్తులు ఆయనపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు.

## సమస్యల సాధనకై ఏపీ జేఏసీ నిరసన

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: ప్రభుత్వంతో రాష్ట్ర నాయకుల చర్చలు పిలుపు మేరకు బుధవారం ఉపాధ్యాయ, కార్మిక,పెన్షనర్ల సమస్యల సాధనకై ఏపీ జేఏసీ పిలుపు మేరకు నిరసన , భోజనసమయంలో శ్రీ కాళహస్తి తహసీల్దార్ కార్యాలయంవద్ద జిల్లా పంచాయితీ రాజ్ ప్రధాన కార్యదర్శి, ఎన్జీవో శ్రీకాళహస్తి తాలూకా అధ్యక్షులు చెంచురత్నం యాదవ్ ఆధ్వర్యంలో నిరసన ధర్నానిర్వహించారు. అనంతరం వారు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చెంచురత్నం యాదవ్ మాట్లాడుతూ... ఉద్యోగ, ఉపాధ్యాయ,ఉద్యమ శంఖారావం పేరుతో దశలవారీగా ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్య సంబంధించి గత ఐదేళ్లుగా ఎటువంటి పరిష్కారం లేదన్నారు. ముఖ్యంగా డీఏ బకాయిలు పేరుకుపోతున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. కనీసం పీఆర్సీ అమలు కూడా నోచుకోలేకపోతున్నామన్నారు. ఉద్యోగుల సమస్యల గురించి పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందన్నారు. ఈ నేపథ్యంలోనే అన్ని వర్గాల ఉద్యోగులు దీనిపై ఉద్యమం చేయడానికి సన్నద్ధమైనట్లు ఆయన తెలిపారు. అందుకే నల్లబ్యాడ్జీలు ధరించి అన్ని విధులు నిర్వహించామన్నారు. కాగా 15, 16వ తేదీల్లో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు చేస్తామన్నారు. 17న తాలూకా కేంద్రాల్లో ర్యాలీ ధర్నాలునిర్వహిస్తామని, 20న కలెక్టరేట్ల వద్ద ధర్నాచేస్తామన్నారు. 21 నుంచి 24 వరకు అన్ని జిల్లాల్లో పర్యటించి ఉద్యోగులను సమాయత్తం చేస్తామన్నారు. సమస్యలు పరిష్కారం కాని సమక్షంలో 27న ఛలో విజయవాడ నిర్వహిస్తామన్నారు. దీనికి ఉద్యోగ , ఉపాధ్యాయ , కార్మిక , పెన్షనర్లు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో నాగరాజు, సూర్యప్రకాష్, మురళీ, జయరాం, వెంకయ్య, ఈశ్వరయ్య, గణేష్ , హేమలత , మాధవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరిశోధనల వైపు మక్కువ చూపాలి:

(మొదటి పేజీ తరువాయి) శాస్త్రీయ ప్రతిభను వెలికి తీసి విద్యార్థుల్ని పరిశోధనల వైపు ఆకర్షితుల్ని చేయడం భావిశాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడం ఈ పథకం ముఖ్య లక్ష్యమని తెలిపారు. పాఠశాల స్థాయిలో ఎంపికైన వారిని జిల్లా స్థాయికి, జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరచిన వారిని రాష్ట్ర స్థాయికి, రాష్ట్ర స్థాయిలో ఎంపిక కాబడిన వారిని జాతీయ స్థాయికి పంపడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ఆలోచనలకు కార్యరూపం దాలుస్తూ వైజ్ఞానిక ప్రదర్శనలలో ప్రాజెక్టులను ప్రదర్శించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని, ఉపాధ్యాయులు విద్యార్థులను ఆ దిశగా ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమం లో డిఈఓ దేవరాజు, సమగ్ర శిక్ష ఏపిసి వెంకటరమణా రెడ్డి, ఏ డి విజయేంద్ర రావు ,చిత్తూరు డి వై ఈ ఓ చంద్రశేఖర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ రమణ, విద్యార్థి నివిద్యార్థులు,ఉపాధ్యాయులుత దితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా: పులివర్తి నాని

## మద్దినాయన పల్లి గ్రామపంచాయతీలో అధికార పార్టీకి భారీ షాక్

## వైకాపాను వీడి సైకిల్ ఎక్కిన 50 కుటుంబాలు

**విశాలాంధ్ర - పాకాల :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని అర్ధరాత్రి సమస్య వచ్చినా అరగంటలో వారి ముందు ఉంటానని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పులివర్తి నాని తెలిపారు. పాకాల మండలం మద్దినాయన పల్లి గ్రామపంచాయతీ కొత్త వడ్డి పల్లికి చెందిన 50 కుటుంబాల వారు బుధవారం అధికార వైకాపాను వీడి పులివర్తి నాని సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా వైకాపా గెలుపునకు తమను వాడుకొని వదిలేసారని ఐదేళ్లుగా వారి బాధలు భరించలేకనే బయటకు వచ్చామన్నారు .ఇకపై బెదిరించినా కేసులు పెట్టినా భయపడి, వెనకడుగు వేయబోమని గత ఎన్నికల్లో వైకాపాకు పని చేసినందుకు పశ్చాత్తాప పడుతున్నామన్నారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ గత రెండు ఎన్నికల లో తనను గెలిపించిన చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బానిసలుగా భావిస్తున్నారన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా అధికారాన్ని తన సంపాదనకే వాడుకుంటున్నాడన్నారు. నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉండగా వాటిని వదిలి తుడా నిధులతో తన సొంత లేబొట్లకు రోడ్లు వేసుకోవడానికి అధికారాన్ని వాడుకున్నాడన్నారు. మద్దినాయనిపల్లి సమీపంలోని నల్లబండ చెరువు తిరిగి రెండేళ్లు గడిచినా ఇంతవరకు పట్టించుకోలేదని ఇదే పంచాయతీలోని పల్లెల్లో డ్రైనేజీలు మురుగు నీరు వీధులపైనే ప్రవహిస్తూ ప్రజలు జబ్బుల బారిన పడుతున్నా పట్టడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఈ సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని అంతేకాకుండా అమ్మ చెరువుకు అదవి పల్లి నుండి కల్లూరు మార్గం ద్వారా నీరు తెప్పించి పాకాల మండలాన్ని సస్యశ్యామలం చేస్తానన్నారు. మద్దినాయనపల్లి నుండి గానుగ పెంటకు లింక్ రోడ్డు ఏర్పాటు చేస్తానని మద్దినాయనపల్లి సమీపంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని మద్దినాయన పల్లి గ్రామ పంచాయతీ ప్రజల ఆధీనంలో ఉన్న డికెటి భూములకు పట్టాలి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. జగన్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా బీసీ మహిళలకు 45 సంవత్సరాలు పూర్తయిన వెంటనే పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారని ఇక్కడున్నా వారిలో 45 సంవత్సరాలు పూర్తయిన వారికి పెన్షన్ వస్తోందా ? అంటూ మహిళలను ప్రశ్నించారు. మహిళలు పొదుపు చేసుకున్న కోట్ల రూపాయల స్త్రీ నిధి డబ్బులు జగన్ ప్రభుత్వం స్వాహా చేసిందని ఈ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో మహిళలు బుద్ధి చెప్పాలన్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఈ ఐదేళ్ల కాలంలో అక్రమంగా 5000 కోట్ల సంపాదించారని తన సంపాదనలో 70 శాతం ప్రజలకు ఖర్చు పెడుతున్నానని పచ్చి అబద్దాలు చెబుతున్నాడని తెలిపారు. అతను ప్రజలకు అందజేసిన స్వీట్లు ,గడియారాలు, చీరలు , కుక్కర్లు, అన్ని ఐదా పారిశ్రామికవేత్తలు ఇచ్చినవేనని ఇందులో చెవిరెడ్డి ది ఒక్క రూపాయి కూడా లేదని ఈ విషయం ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఖరీదైన కానుకలు, భారీగా డబ్బులు ఇస్తారని ఇదంతా చంద్రగిరి నియోజకవర్గ ప్రజల డబ్బేనని

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు పనులను వేగవంతం చేయండి

**విశాలాంధ్ర - తిరుపతి ప్రెస్ క్లబ్ :** జిల్లాలో అర్హులైన జర్నలిస్ట్ ల ఇళ్ల స్థలాల కొరకు భూమిని గుర్తించే పనులను వేగవంతం చేయాలని సంబంధిత రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డీవోలు, జిల్లా జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ సభ్యులతో మరియు సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన జర్నలిస్ట్ ల ఇళ్ల స్థలాల కొరకు భూమిని గుర్తించి రానున్న శనివారం నాటికి నివేదికలు అందించాలని ఆర్డీఓ లను ఆదేశించారు. జిల్లాలో కమిషనర్ సమాచార పౌర సంబంధాల శాఖ ప్రాథమిక పరిశీలన పూర్తి అయి ఆన్లైన్లో అందుబాటులో ఉన్న 590 మంది జర్నలిస్టుల జాబితాను సంబంధిత రెవెన్యూ డివిజనల్, మండల రెవెన్యూ అధికారులు వారి లాగ్ ఇన్ నందు వెరిఫై చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల గుర్తింపు, కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేస్తామని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయుటకు అన్ని విధాల చర్యలు చేపడతామని కలెక్టర్ కమిటీ మెంబర్ జర్నలిస్టులకు తెలిపారు.ఈ సమావేశంలో తిరుపతి శ్రీకాళహస్తి ఆర్డీవోలు నిశాంత్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, కమిటీ కన్వీనర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ సభ్యులు శుక్లా, మోహన్ ప్రసాద్, లక్ష్మీ కాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరులకు ఘన నివాళి

**విశాలాంధ్ర - తిరుపతి సిటీ:** పుల్వామా దాడిలో అశువులు బాసిన 40 మంది అమర జవానులకు తిరుపతి బిజెపి నాయకులు బుధవారం ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు, రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14న పుల్వామా లో జరిగిన ఉగ్రదాడిలో 40 మంది భారత జవాన్లు అసువులు భాశారని గుర్తు చేసుకున్నారు. ప్రతి ఏడాది వారిని స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా వారికి ఘన నివాళులు అర్పించడం జరుగుతోందని తెలిపారు. అందులో భాగంగానే బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి కపిల తీర్థం సమీపంలోని అమరవీరుల స్థూపం వద్ద బిజెపి నాయకులు కొవ్వొత్తులు వెలిగించి పుష్పాంజలితో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుల్వామా దాడిలో అసువులు బాసిన ప్రతి సైనికుడ్ని దేశం గుర్తించుకుంటుందని స్పష్టం చేశారు. వారి కుటుంబాలకు దేశం మొత్తం అండగా ఉంటుందని పేర్కొన్నారు. మనం దేశంలో ప్రశాంతంగా ఉన్నామంటే అందుకు దేశ సరిహద్దుల్లోని సైనికులే కారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్, బిజెపి నార్త్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ నాయుడు, బిజెపి జిల్లా కార్యదర్శి మల్ల కుప్పం శేఖర్, బిజెపి సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, బిజెపి తూర్పు మండల ప్రధాన కార్యదర్శి తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, బిజెపి నాయకులు డిఎంకె గణేష్, చంద్రారెడ్డి, రాజారెడ్డి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## నంజంపేట లో చేపల చెరువుల వేలం

**విశాలాంధ్ర - సోమల :** సోమల మండలం లోని నంజంపేట గ్రామంలో ఫిబ్రవరి 17 వతేది న పై అధికారులు ఆదేశాల మేరకు సర్పంచ్ వెంకట రెడ్డి అధ్యక్షత న గ్రామ సచివాలయంలో మండలం అభివృద్ధి అధికారులు ,కార్యదర్శి ల సమక్షంలో 1433 పసలి ప్రకారం సోమప్ప చెరువు ,కృష్ణ జన్మ కుంట ను వేలం పాట లు నిర్వహిస్తారని అధికారులు తెలిపారు. ఈ చేపల చెరువులు వేలం పూర్తిగా జరిగిన తేదీ నుండి 16.8.2024వరకు మాత్రమేహక్కుల ను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొను వారు కార్యాలయంలో పనివేళ ల యందు సంబంధించిన అధికారులు ను సంప్రదించాలని కోరారు.

## అదృశ్యమైన బాలుడు బావిలో శవమై తేలాడు

**విశాలాంధ్ర - సోమల :** సోమల మండలం లో అన్నెమ్మ గారి పల్లి కి చేరిన ఎర్రగుంత ల పల్లి లో 9 వ తేదీ న గ్రామానికి చెందిన శ్రీదేవి కుమారుడు రిషి కేశవ (15) అదృశ్యమైన ట్లు వరుసకు మామ మధుసుధన నాయుడు సోమల పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.అతను పుట్టుకతో మూగ అని యు మేము అన్నితెలిసిన ప్రాంతాల్లో వెదికిన ప్రయోజనం లేదు అనితెలిపారు.ఈ క్రమంలో ఫిర్యాదు స్వీకరించిన ఎస్.ఐ .వెంకట నరసింహులు ఆచూకీ కోసం సాంకేతిక పరిజ్ఞానం తో వేదకటం మొదలుపెట్టారు. అనంతరం మంగళవారం నాడు గ్రామ సమీపంలో ని వ్యవసాయ భూమి లోగల శవం తెలియాడుతూ ఉండగా గ్రామస్తుల సమాచారం తో సోమల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని బయటకు తీయగా గత మూడు రోజుల గా అదృశ్యమైన రిషి కేశవ గా గుర్తించారు. విషయం తెలుసుకున్న తల్లి భోరున విలపించారు. ఎస్.ఐ .వి.నరసింహులు కేసునమోదు చేసికొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు గా రమేష్ బాబు

**విశాలాంధ్ర -బాలాయపల్లి :** తిరుపతి లో జరిగిన ఎస్.టి.యు జిల్లా కౌన్సిల్ లో బాలయపల్లి మండలం లో పనిచేస్తున్న కె రమేష్ బాబు ను ఎస్.టి.యు తిరుపతి జిల్లా అధ్యక్షులు గా ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.ఆయన 2001 ఎస్.టి.యు లో ఉపాధ్యాయుడి గా చేరినప్పటినుండి దక్కిలి,బాలాయపల్లి మండలాలలో ఎస్.టి.యు మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఉమ్మడి నెల్లూరు జిల్లా ఆర్థిక కార్యదర్శిగా మరియు రాష్ట్ర కార్యదర్శి గా పనిచేసి ఉపాధ్యాయులు సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుంటూ ఎస్.టి.యుసంఘంలో అంచల అంచలగా ఎదుగుతూ నేడు ఎస్.టి.యు తిరుపతి జిల్లా అధ్యక్షులు గా ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు ఇతర సంఘం నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమస్య ల పరిష్కార సాధన కు తనవంతు కృషి చేస్తానని అన్నారు.

## ఈవిఎంలపై ఓటర్లు కు అవగాహన కార్యక్రమం

**విశాలాంధ్ర - సోమల :** సోమల మండలం లోని స్త్రీ శక్తి భవనం లో బుధవారం రాష్ట్రంలో రానున్న ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల కు అధికారులుసమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓటర్లు తమ ఓటు హక్కును ఈ. వి.ఎం.ల ద్వారా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ క్రమంలో సమావేశంలో ఈ. వి.ఎం.లు ఫ్యాట్ లు ఏవిధంగా పనిచేస్తాయని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి.టి.శ్యాంప్రసాద్ రెడ్డి ,వ్యవసాయ అధికారి.సుధాకర్ ,ఏ పి ఎం.శివ కుమార్ ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


## GENERAL NOTICE

This to inform to all the general public that my client by name R. Rajendran, S/o Radha Krishnaiah Chetty, Resident of Door No. 11-593, Radhabunglow, Palamaner Town, Post and Mandal, Chittoor District, is the absolute owner of the mentioned property having got the same under a registered sale deed dated:30.09.2023, executed in his favor by S. Srrenivasan, S/o Subramanian since then my client has been in exclusive physical possession and enjoyment of the schedule mentioned property as, its absolute owner. Honarable junior Civil Judge Palamaner gave a judgement in favour of S. Sreenivasan in O.S.No. 345/2021 on dated :12/10/2022. About in this case gave judgement permanent injection infavour of S.Sreenivasan. Any transaction in respect of below mentioned property without my clients consent and knowledge is Criminal and civil cases against them. And nobody will get any right, title or possession under such transactions would not bind my client in respect of below mentioned property.

**SCHEDULE OF PROPERTY**

Chittoor District- Palamaner- Sub- District- Palamaner Mandal and land situate in Pengaragunta Revenue Village accounts:
Sy.No. 5/4A/2-Dry- An Extent of Ac. 0.54 cents.

**WITH IN THE FOLLOWING BOUNDARIES**

East: Gudiyatham Road,
West: Vanka & Middinti Bettappa, Komma Nagaraja Agricultural Land.
North: Agricultural Land of Ramaswamy.
South: Agricultural Land of M. Venkatesh.

**S.Ranjit Shah, B.A., L.L.B.,**
**Advocate, Palamaneru**

## ప్రశాంతంగా సాగిన సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర -చౌడేపల్లి :మండల సర్వసభ్య సమావేశం ప్రశాంత వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమం మండల పరిషత్ అధ్యక్షులు గాజుల రామ్మూర్తి ఆధ్వర్యం లో జరిగింది. ఈ కార్యక్రమ నిర్వహణ మండల పరిషత్ అభివృద్ధి అధికారి డాక్టర్.వెంకటేశు ఆధ్వర్యంలో జరిగినది.ఈ సందర్భముగా గాజుల రామ్మూర్తి మాట్లాడుతూ త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ రాబోతున్న కారణంగా ఏవైనా పనులకు సంబందించి బిల్లులు పెండింగ్ లో ఉంటే వెంటనే చేయించుకోవాలని సర్పంచులు, యం.పి.టీసిలు దగ్గరుండి ప్రజలకు తెలియజేయాలని,రానున్న వేసవిదృష్ట్యా మంచినీటి కొరత లేకుండా చూడాలని,ఎక్కడైనా వాటర్ ప్లాంట్లు ఇంకా నీటిసరఫరా లేకపోతే వెంటనే చర్యలు చేపట్టాలని,హౌసింగ్ కు సంబందించి ఏవైనా బిల్లులు పెండింగ్ ఉంటే వెంటనే చెల్లించాలని,అలాగే ఇంకనూ నిర్మాణాలు చేపట్టని ఇంటి వారితో చర్చించి త్వరితగతిన పూర్తి చేయాలని,నాడు-నేడు పాఠశాలలకు సంబం దించి పనులు త్వరగా పూర్తి చేయాలని,ప్రస్తుత ప్రభుత్వం పిల్లల బంగారు భవిష్యత్తుకు ఎన్నోరకాలుగా చేయూతనిస్తుందని,ఎక్కడైనా బోరుబావులు సరిగా పనిచేయక పోతే ,చేతి పంపులు రిపేరు చేయించి రానున్న వేసవిలో నీటి యద్దడి రాకుండా చూడాలని,రైతుభరోసా కేంద్రాల ద్వారా సరైన సమయం లో ఎరువులు,విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని,జగనన్న సురక్షాకార్యక్రమం ద్వారా ఆరోగ్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని,జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని ఈ నెల తొమ్మిదిన ప్రతి అంగన్ వాడి సెంటర్,పాఠశాలలో ఏర్పాటు చేశామని, రెండవ దశ ఈ నెల పదహారున ఇస్తామని అన్నారు.పాడి పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశామని,గాలికుంటువ్యాధి నిరోధక టీకాలు వేశామని అన్నారు. ఈ కార్యక్రమానికి,రెవిన్యూ సిబ్బంది,ఉపాధి హామి పథకము సిబ్బంది,వెలుగు సిబ్బంది గైరహాజరైనారు.ఈ కార్యక్రమానికి వైస్ యం.పి.పిలు సుధాకర్ రెడ్డి ,నరసింహాయాదవ్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్,సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి ,ఎంపిటిసిలు,సర్పంచ్‌లు ఆయాశాఖ అధికారులు, పాల్గొన్నారు.

## వీఆర్ఏల రిలే దీక్షలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 18, 19, 20వ తేదీల్లో విజయవాడ వేదికగా చేపడుతున్న రిలే దీక్షలను జయప్రదం చేయాలని వీఆర్ఏల సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బయ్య పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో బుధవారం వీఆర్ఏల సంఘం నాయకులు సమావేశమయ్యారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ కార్యకలాపాలు సాగించడంలో గ్రామ రెవెన్యూ సహాయకులదే కీలక పాత్రని, అయితే వారికిచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం అన్యాయమని సుబ్బయ్య వాపోయారు. వీఆర్ఏల చేత గొడ్డు చాకిరీ చేయించుకుంటూ వారికి కనీస వేతనం రూ.15 వేలు ఇవ్వమని కోరితే జగన్ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందంటూ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా జగన్ పాదయాత్ర చేసినప్పుడు వీఆర్ఏలకిచ్చిన హామీలను సీఎం హోదాలో ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. వెంటనే వీఆర్ఏలకు పెండింగ్ బకాయిలను చెల్లించి, కనీస వేతనం రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో వీఆర్ఏల సంఘం నాయకులు చుక్కల కృష్ణయ్య, అంకయ్య, శిరీష, రామ్మూర్తి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## సత్యవేడు వైసిపి శ్రేణులతో పెద్దిరెడ్డి సమీక్ష

### అభ్యర్థి నూకతోటి రాజేష్ ను బలపరచాలని దిశానిర్దేశం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణ వనం తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా నూకతోటి రాజేష్ పేరును ఆ పార్టీ అధిష్టానం ప్రకటించిన విషయమే విధితమే ఈక్రమంలో స్థానికంగా ఉన్న కొందరు తమకు అర్హత ఉంది తమకి ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ సామాజిక మాధ్యమాల ద్వారా వారి వారి ఖ్లిప్తిని వ్యక్తపరిచారు అయితే బుధవారం ఉదయం తిరుపతి లో వైకాపా కార్యాలయం లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి సత్యవేడు నియోజకవర్గ పార్టీ నాయకులతో సమావేశమై ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సమీక్షించారు. సత్యవేడు అభ్యర్థిగా నూకతోటి రాజేష్ కొనసాగుతారని, ఎలాంటి మార్పు ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కీలక నేతలకు దిశా నిర్దేశం చేశారు దీంతో సత్యవేడు నియోజకవర్గంలో నూకతోటి రాజేష్ నాయకులను కార్యకర్తలను కలుపుకుని ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలను చేపట్టి, ప్రజలతో మమేకమయ్యే లా కార్యచరణ ఉండబోతున్నట్లు తెలుస్తోంది.

## జేఈఈ మెయిన్స్‌లో ఆర్కే మోడల్ కాలేజి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -చిత్తూరు: స్థానిక ఆర్కే మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో ఉన్నతమైన ఫలితాలను కనబరిచినట్లు కళాశాల అధినేత రవీంద్ర తెలిపారు. కళాశాల నుంచి తొమ్మిది మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో రాహుల్ రెడ్డి 90.61,రోహిత్ 89.19, నికితా రెడ్డి 87.50 మార్కులతో జాతీయ స్థాయిలో ఉన్నత స్థానంలో నిలిచారు. సబ్జెక్టుల వారీగా రాష్ట్రంలో రాహుల్ రెడ్డి కెమిస్ట్రీ లో 89.20,రోహిత్ మాథ్స్ లో 97.17 కాగా నిఖితారెడ్డి ఫిజిక్స్ లో 93.20 మార్కులతో మన రాష్ట్రంలోని ఉత్తమ విద్యార్థులుగా నిలిచినట్లు ఆయన తెలిపారు.

# నగరిలో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి మంత్రి భూమి పూజ

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గంలోని పేదల శుభకార్యాల నిర్వహణ కోసం నగరి మండలం బుగ్గ అగ్రహారంలో టీటీడీ కళ్యాణమండపంను నిర్మిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజనసర్వీసుల క్రీడాశాఖ మంత్రి ఆర్.కె.రోజా తెలిపారు. నగరి మండలం బుగ్గ అగ్రహారంలో టీటీడీ చైర్మన్ కరుణాకర రెడ్డి తో కలసి రూ2.00 కోట్ల రూపాయలతో మంజూరు చేసిన కళ్యాణమండపం నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దక్షిణ కాశీ గా పేరుగాంచిన నగరి రూరల్ మండలం లోని శ్రీ అన్నపూర్ణేశ్వరి సహిత కాశీవిశ్వేశ్వర దేవాలయము (బుగ్గ) క్షేత్రంలో తిరుమల తిరుపతి దేవస్థానము వారి సహకారం తో దాదాపు 2 కోట్ల నిధులతో టిటిడి కళ్యాణ మండపానికి భూమి పూజ చేసిన పర్యాటక శాఖా మంత్రి ఆర్. కె.రోజా ప్రత్యేక అతిథిగా పాల్గొన్న టిటిడి పాలక మండలి చైర్మన్ కరుణాకర రెడ్డి ఈ కళ్యాణ మండపం కట్టాలి అన్నది 40 సంవత్సరాల కల.కాశీ విశ్వేశ్వరుడి గుడి దగ్గర టిటిడి కళ్యాణ మండపం కట్టాలని గత ప్రభుత్వాలన్నీ ప్రయత్నించినా కూడా సఫలీకృతం కాలేదు వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో మా గురువు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆశీర్వాదంతో ఈరోజు ఆయన స్వహస్తాలతో ఇక్కడ టిటిడి కళ్యాణ మండపానికి భూమి పూజ చేయడం అనేది చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి టీటీడీ అధికారులు నగరినియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతి నిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దగా కాదు - మెగా కావాలి

### ఏబీవీపీ ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వినతిపత్రం

విశాలాంధ్ర - నాయుడుపేట రూరల్: అఖిల భారత విద్యార్థి శాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ దగ్గర ఉన్నటువంటి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాయుడుపేట శాఖ బాగ్ కన్వీనర్ తడుకు చందు మాట్లాడుతూ 2019లో పాదయాత్ర చేస్తూ విద్యార్థులకు, నిరుద్యోగులకు అండగా ఉంటాను ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి మెగా డీఎస్సీ నిర్వహిస్తాను అని చెప్పిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ నాలుగు సంవత్సరాలలో పూర్తిస్థాయి జాబ్ క్యాలెండర్ ను అలాగే మెగా డీఎస్సీ నిర్వహించకపోవడం ఆయన అసమర్థత పాలనకు నిదర్శనమని తెలిపారు. ఈ దగా డిఎస్సీ కాకుండా రాష్ట్రంలో ఉన్న 60 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తూ మెగాడీఎస్ నిర్వహించాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ తిరుపతి జిల్లా కన్వీనర్ సన్నీ, ఏబీవీపీ నాయకులు, నగర కార్యదర్శి కిరణ్ కుమార్ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం -ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర -చిత్తూరు: కర్ణాటక నుంచి కారులో అక్రమంగా మద్యం తీసుకొస్తున్న ఇద్దరని అరెస్ట్ చేసి కారుతోపాటు లక్ష రూపాయల విలువచేసే కర్ణాటక మధ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూర్ డిఎస్పి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.బుధవారం కర్ణాటక నుంచి మద్యాన్ని తరలిస్తున్నట్లు రాబడిన రహస్య సమాచారం మేరకు చిత్తూరు రూరల్ ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చిత్తూరు తాలుకా పోలీసులు కన్నికాపురం గ్రామసమీపంలోని రైల్వేబ్రిడ్జి వద్ద కన్నికాపురం నుండి అనుమానాస్పదంగా వస్తున్న ఒక కారును ఆదుపులో తీసుకొని తనిఖీ చేసి అందులో అక్రమంగా రవాణా చేస్తున్న 28 కేసులు కర్ణాటక మద్యంను గుర్తించి అందులో ఉన్న గంగాధర నెల్లూరు మండలానికి చెందిన ముద్దుకృష్ణ, కార్వేటినగరం జానకిలను అరెస్ట్ చేసి కర్ణాటక మద్యంతోపాటు పాటు కారును సీజ్ చేసినట్లు తెలిపారు.

## బీజేపీ పార్టీ బలోపేతం చేద్దాం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : ఇంటింటికి కమలం అనే నినాదంతో బీజేపీ పార్టీ కేంద్ర అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుపాటి పురందేశ్వరి పిలుపుమేరకు చిత్తూరు జిల్లా అధ్యక్షులు జగదీష్ నాయుడు మరియు బిజెపి మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు నిషిధ రాజు సూచనలతో, ఈరోజు పల్లికి పోదాం కార్యక్రమం నగరి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ పుత్తూరు మండలం లో వేపగుంట, ఉత్తరపు కండ్రిక గ్రామాల్లో మండలం అధ్యక్షుడు శ్రీధర్ ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలును కలుస్తూ ఇంటింటికి మోడీ క్యాలెండర్స్ మరియు కరపత్రాలను పంపిణీ చేసి మోడీ గారు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించటం జరిగినది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పుత్తూరు మండలం ప్రధాన కార్యదర్శి మునుస్వామి, ఓ బి సి జిల్లా కార్యదర్శి శంకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి గాంధీ పుత్తూరు రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి చక్రపాణి నాయుడు, పుత్తూరు మండలం రూరల్ ఉపాధ్యక్షుడు రాజేంద్ర , బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## నేడు క్షత్రియ భవన్ కు భూమి పూజ

విశాలాంధ్ర - తిరుపతి ప్రెస్ క్లబ్ : తిరుపతి రూరల్ మండలం తూకివాకం సమీపంలో రాష్ట్ర క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం క్షత్రియ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించినట్టు రాష్ట్ర క్షత్రియ సేవా సంఘం అధ్యక్షులు డాక్టర్ సోమరాజు బలరామరాజు తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షత్రియ కులానికి చెందిన పలువురు దేశవ్యాప్తంగా శ్రీవారి దర్శనార్థం తిరుమల తిరుపతికి విచ్చేస్తుంటారని వారందరికీ తగిన విధంగా ఒక భవన్ నిర్మించాలని సదుద్దేశంతో తిరుపతిలో భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టామన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గదుల నిర్మాణం తో పాటు కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఒక సమావేశహాలు ఇతర సౌకర్యాలతోపాటు భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. దాదాపు పది కోట్ల వరకు ఈ భవననిర్మానికి ఖర్చు అవుతుందన్నారు. దాతల నుంచి విరాళాలు సేకరించి నిర్మాణ పనులు చేపడుతామన్నారు. మాజీ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ గోకరాజు గంగరాజు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. శ్యామరాజు, సూర్యనారాయణ రాజు, పలకపాటి రఘువర్మ విచ్చేయ ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో శివరామరాజు, నాగేశ్వర్ రాజు, సుకుమార్ రాజు,వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్షన్ సెంటర్ ను ప్రారంభించిన ఉద్యాన శాఖ

విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలం లోని మన్నూరు గ్రామం లో ఉద్యాన పంటలు పండించే రైతులకి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలలో ఒకటైనా కలెక్షన్ సెంటర్ ను జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామి రెడ్డి సందర్శించారు.మన్నూరు గ్రామంలోని క్షేత్రపతి రైతు సంఘం వారికి సబ్సిడీ కింద 15 లక్షల విలువ గల షెడ్ లాంటి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతము జిల్లా వ్యాప్తంగా మామిడి పూత ఆలస్యం అవుతున్నది . దీనికి కారణం పగటి మరియు రాత్రి ఉష్ణోగ్రతల మధ్య తేడా 10 - 12 డిగ్రీలు కంటే ఎక్కువగా ఉన్నప్పుడు పూత రావడం జరుగుతుంది కానీ ప్రస్తుతం పగటి మరియు రాత్రి ఉష్ణోగ్రతల మధ్య తేడా 10 డిగ్రీల కంటే తక్కువగా ఉండడం వల్ల పూత రావడం ఆలస్యం అవుతున్నది . కావున పూత రావడానికి మరియు ఇతర పురుగు తెగుళ్లకు మొదటి దశలో 13. 0. 45 ం బోరాన్ ఒక గ్రాము ం మోనోక్రోటోఫాస్ 1. 6 ఎం . ల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయవలసిందిగా సూచించారు . అలాగే పూమొగ్గ దశ నుండి నిమ్మకాయ దశ వరకు చేపట్టవలసిన సస్యరక్షణ గురించి రైతులకు సూచనలు చేశారు . రైతులు తప్పకుండ సూచించబడిన మందులను క్రమ పద్ధతిలో వాడుకొని నాణ్యమైన పండ్లను ఉత్పత్తి చేయవలసిందిగా కోరారు ఇతర సలహాలు సూచనలకు దగ్గరలో వున్న లను లేదా ఉద్యాన అధికారులను సంప్రదించాలన్నారు.రైతులకి ఇలాంటి పథకాలు, మరెన్నో రకాలు సౌకర్యాలను ఉద్యాన శాఖ అందిస్తోంది అని వాటినీ రైతులు తెలియచేసారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం నేత కిషోర్ రెడ్డి ఉద్యాన అధికారి ఆనంద్ రెడ్డి, ఆర్‌బికె సిబ్బంది నరసింహ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై చైర్మన్ పర్యవేక్షణ

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణ పరిధి లో జరుగుతున్న అభివృద్ధి పనులపై బుధవారం రోజున మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష కమిషనర్ నరసింహా ప్రసాద్ రెడ్డి పరివేక్షణ చేపట్టడం జరిగింది ముందుగా పుంగమ్మచెరువు లో ఉన్న సమ్మర్ స్టోరేజ్ పైన 6 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్లాంట్ ను పరిశీలించారు. ఈ ప్లాంట్ ఏర్పాటుతో మున్సిపల్ నిధులు మిగులుతాయని వాటితో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. రాగానే పల్లె రోడ్డులో ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న 33 కెవి లైన్ విద్యుత్ తీగలను విద్యుత్ అధికారుల ద్వారా మార్పించి వాటిని పరిశీలించారు. ముస్లిం సోదరుల కొరకు నిర్మాణం చేపడుతున్న మజీద్ కమిటీ హాలును పరిశీలించారు. కోట్లాది రూపాయలు పట్టణ పరిధిలో ఈ ఐదు సంవత్సరాలు కాలంలో ఖర్చు చేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజలకు అంకితం చేశామన్నారు ప్రజలంతా రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ ప్రభుత్వాన్ని గెలిపించుకుని రాబోయే ప్రభుత్వంలో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జానపద కళలు చైర్మన్ కొండవీటి నాగభూషణం జిల్లా వక్ బోర్డు చైర్మన్ ఎండి అమ్ము కౌన్సిలర్ జేఎంసి నరసింహులు మున్సిపల్ డి ఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాప్తాడు సభ ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-చౌడేపల్లి: సిద్ధం బహిరంగ సభను జయప్రదం చేయండని వైకాపా మండలాధ్యక్షులు కూరపర్తి అంజిబాబు పిలుపు నిచ్చాడు.అనంతపురం జిల్లా,రాప్తాడు లో జరిగే వైకాపా ఎన్నికల శంఖారావం సిద్ధం భహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.ప్రతి గ్రామపంచాయతీ నుంచి సర్పంచ్ అధ్యక్షతన పదిమందికి తక్కువ కాకుండా సిద్ధం భహిరంగ సభకు తరలి రావాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి గాజుల రామ్మూర్తి,జడ్పిటిసి దామోదర్ రాజు,వైస్ ఎంపిపి లు సుధాకర్ రెడ్డి, నరసింహ్ యాదవ్,సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్, సర్పంచులు.భరత్ వరుణ్,ఓబుల్ రెడ్డి, విజయకుమారి, సోని, కృష్ణారెడ్డి ,జయసుధా,ఎంపిటిసిలు తొండా శ్రీరాములు, మునెమ్మ, రూపా,యస్సి సెల్ అధ్యక్షులు వరదన గోవిందయ్య ,డిష్ సూరి ,రవికుమార్,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నాడు - నేడు పనులు విప్లవాత్మకమే: ఎంఈవో

విశాలాంధ్ర - పలమనేరు : విద్యారంగంలో నాడు - నేడు పనులు విప్లవాత్మకమేనని ఎంఈఓ లీలారాణీ పేర్కొన్నారు.ఏ.పి. వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ పలమనేరు డివిజన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 - డైరీలు, కేలండ ర్ లు, స్టికర్ లను అసోసియేషన్ నాయకులతో కలిసి స్థానిక విద్యా వనరుల కేంద్రం నందు బుధవారం ఏంఈఓలు లీల రాణీ,బాలసుందరం కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లీలారాణి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాభివృద్దికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు డైరీలో అద్భుతంగా ముద్రించారన్నారు. ఏంఈఓ - 2 బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఉద్యోగ మరియు ఉపాధ్యాయులకు సంభందించిన సర్వీసు విషయాలు ముద్రించడం వలన సంభందిత ఉద్యోగులకు చాలా ఉపయోగకరమన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ఎధుర్కొంటున్న సమస్యలు పట్ల నాయకులు ఏంఈఓ తో చర్చించారు.జిల్లా వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఎన్.సోమచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు తమకు రావలసిన బకాయిలు, పిఆర్సీ అమలు గురించి ప్రభుత్వంతో పోరాటం చేయడం తప్పులేదు గానీ, బకాయిలు ఇస్తున్న వాటిని కూడా ఇవ్వలేదని దుష్ప్రచారం చేయడం, జి. ఓ.లకు వక్రభాష్యం చెప్పడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ కోశాధికారి ఏ.ఆర్.కుమార్, పలమనేరు డివిజన్ వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రోషన్ ఆలీఖాన్, కార్యదర్శులు సదాశివ వడయార్,రెడ్డి శంకర్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా పోరు ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలి:బిజెపి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత భారతీయ జనతా పార్టీ నాయకులపై ఉందని ప్రజాపోరు జిల్లా కన్వీనర్ మునిసుబ్రమణ్యం స్పష్టం చేశారు. ఈనెల 21 నుంచి 29వ తేదీ వరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపు మేరకు చేపడుతున్న ప్రజాపోరు కార్యక్రమం నేపథ్యంలో తిరుపతి జిల్లా కన్వీనర్ మునిసుబ్రహ్మణ్యం అధ్యక్షతన తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు స్థానికంగా నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రస్తావించడం, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించి వారితో మాట్లాడి కార్యక్రమాలను చేపట్టాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చంద్రప్ప, రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ ఎస్ ఆర్ నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు, ప్రజాపోరు కోకన్వీనర్ నరేంద్ర రెడ్డి, ఎస్సి మోర్చా తిరుపతి జిల్లా అధ్యక్షులు, ప్రజాపోరు కో కన్వీనర్ మునికృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు వరప్రసాద్, బీడీ బాలాజీ,పెనుబాలా చంద్రశేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## బహుజనుల రాజ్యాధికార సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర- పలమనేరు : 18వ తేదీ ఉదయం 10 గంటలకు కుప్పం నందు జరుగు బహుజన రాజ్యాధికార సదస్సుకు అసెంబ్లీ మరియు పలమనేరు అసెంబ్లీ లో ఉన్న బహుజన సమాజ్ పార్టీ నాయకులు మరియు మేధావులు ఆలోచన పరులు విచ్చేసి బహుజనుల రాజ్యాధికార సదస్సును జయప్రదం చేయాలని పలమనేరు ఇన్చార్జి సంగీతం సిద్దయ్య మూర్తి , కుప్పం ఇన్చార్జి శివాడి గోవిందయ్య పేర్కొన్నారు. పట్టణంలోని బి ఎస్ పి పలమనేర్ అసెంబ్లీ కార్యాలయంలో గోడ పత్రికను విడుదల చేశారు . ఈ కార్యక్రమంలో పలమనేరు పార్టీ ఇన్చార్జి శ్రీనివాసులు , పలమనేరు అసెంబ్లీ ఉపాధ్యక్షులు చంద్రకుమార్ పాల్గొన్నారు.

## ఎంపీటీసీ భర్త నుండి రక్షణ కల్పించండి

విశాలాంధ్ర - పలమనేరు : కలగుటూరు ఎంపీటీసీ భర్త మహేష్ నుండి రక్షణ కల్పించాలని తవణంపల్లి మండలం మల్లకుంట గ్రామానికి చెందిన గిరి అనే బాధితుడు బుధవారం పలమనేర్ ప్రెస్ క్లబ్ లో తనకు జరిగిన అన్యాయాన్ని క్లుప్తంగా వివరించారు. బాధితుడు తెలిపిన వివరాలు మేరకు తన తల్లి తండ్రి అయిన ఎల్లప్ప పేరు మీద కలగుటూరు గ్రామములో సర్వే నెంబర్ 443/3 లో 2.50 సెంట్లు భూమి ఉందని తన తాత మరణించక ముందు 2016 సంవత్సరంలో నా పేరున , నా చెల్లెలు పేరున వీలునామా రాయించి 2019 లో చనిపోయాడని వివరించారు. వీలునామా ప్రకారం తనకు పాసుబుక్కులు ఆన్లైన్ చేయించాలని గంగవరం తహసిల్దార్ కార్యాలయానికి వెళ్తితే కలగుటూరు ఎంపీటీసీ భర్త మహేష్ నకిలీ పత్రాలు సృష్టించి ఎల్లప్ప కు చెందిన భూమి తనకు అమ్మేశాడని తనను బెదిరింపులకు గురి చేస్తున్నాడని వివరించాడు. ఈనెల 12వ తేదీ మహేష్ తనను గంగవరం పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఎస్సైతో మాట్లాడిన అనంతరం బయటకొచ్చి నాపై దాడి చేయడానికి ప్రయత్నించగా తన అన్న అడ్డుపడి కాపాడారని వాపోయాడు. అంతటితో ఆగక అతనికి అధికారం బలముందని ఇక్కడ కాదు ఊరిలోకి రా నీ అంతు చూస్తానని, భూమి వదలను, ఊరిలోని ఇంటి స్థలాన్ని వదలునని బెదిరించాడన్నారు. మహేష్ వల్ల తనకు ప్రాణహాని ఉందని, పోలీస్ అధికారులు తనకు రక్షణ కల్పిస్తూ, రెవిన్యూ అధికారులు వీలునామా ప్రకారం పాసుబుక్కులు ఇవ్వాలని కోరారు.

## వెంకటేగౌడకు పలమనేరు టికెట్‌పై నేతల్లో నూతనోత్సాహం

విశాలాంధ్ర - వి.కోట: పలమనేరు నియోజకవర్గం నుండి వైకాపా అభ్యర్థి ఎవరనే ఉత్కంఠకు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ప్రకటన ఆ పార్టీ లో నూతనోత్సాహం నింపింది. బుధవారం పలమనేరు నియోజకవర్గ కేంద్రంలో జరిగిన ఆసరా నాలుగో విడత పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న రాజంపేట ఎంపీ పార్లమెంటు ప్యానల్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి 2024 శాసనసభ ఎన్నికల్లో పలమనేరు నియోజకవర్గం నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే ఎన్. వెంకటేగౌడ నే అభ్యర్థి అని ప్రకటించారు. నియోజకవర్గంలోని ప్రతి గడపకూ మూడు సార్లు వెళ్లి ప్రతి ఒక్కరిని పరామర్శిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని మరీ వారికి కావాల్సిన సంక్షేమ పథకాలు అందించడంలో ముందున్న వెంకటేగౌడ ను మళ్లీ గెలిపించాలని అలాగే ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి వస్తేనే పథకాలు అందుతాయని అన్న మిథున్ రెడ్డి పేర్కొనడంపట్ల వెంకటేగౌడ సొంత మండలంలో ఆ పార్టీ వర్గాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఎన్నికల ప్రచారంలో ముందస్తుగానే పంచాయతీల్లో ఎంపీపీ యువరాజ్ సమాలోచనలు, సమావేశాలు మొదలెట్టేశారు. త్వరలోనే పంచాయతీల్లో పర్యటించనున్న స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ పర్యటనలను విజయవంతం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.

## ఉద్యానశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

విశాలాంధ్ర-చౌడేపల్లి : మండలంలోని పెద్దలపల్లి గ్రామంలో నేడు ఉదయం పది గంటలకు టమాట రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆ శాఖాధికారిణి సంతోషి కుమారి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ ఇనిస్టిట్యూషన్ హార్టికల్చర్ రీసెర్చ్ బెంగళూరు నుండి శాస్త్రవేత్తలు హాజరౌతారని,ప్రస్తుతం టమాటో సాగులో గల సమస్యలను గురించి చర్చించి తగిన పరిష్కారం చూపెదరు.కావున టమాట సాగుచేసే రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని హార్టికల్చర్ ఆఫీసర్ తెలియజేశారు.

## సామూహికంగా శాంతియుత నిరసన కార్యక్రమం

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలం లోని పంచాయతీ రాజ్ శాఖ వారు తమ సమస్యల పరిష్కారము కొరకు తమ శాఖ జే.ఏ.సి పిలుపు మేరకు తమ శాఖ పరిధి లో గల ఉద్యోగస్తులు అందరూ నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వారు వెంటనే మా డిమాండ్లను పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది,మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా గద్దర్ 2

విశాలాంధ్ర - తిరుపతి: బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించిన గదర్2ని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా తెలుగులో ప్రసారం చేయనుందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమోషనల్ఎంటర్టైనర్ గదర్ 2, ఈ నెల 18 వ తేది సాయంత్రం 5:30 గంటలకు, మీ జీ తెలుగులో వినియోగదారులకు అందుబాటులో ఉంటుందన్నారు. అనిల్ శర్మ దర్శకత్వంలో 2001లో వచ్చిన బ్లాక్ బస్టర్ గదర్, ఏక్ ప్రేమ్ కథకు సీక్వెల్గా ఈ సినిమా తెరకెక్కిందన్నారు. బాలీవుడ్ స్టార్యాక్టర్స్ సన్నీ డియోల్, అమీషా పటేల్, ఉత్కర్ష్ శర్మ నటించిన ఈ చిత్రం 1971 ఇండో-పాకిస్థాన్ యుద్ధంలో తారా సింగ్ (సన్నీ డియోల్)ప్రయాణమే ప్రధాన ఇతివృత్తంగా తెరకెక్కిందని వివరించారు.జైలులో ఉన్న తన కుమారుడు చరణ్జీత్సింగ్ (ఉత్కర్ష్ శర్మ) ను రక్షించడానికి పాకిస్థాన్ నుంచి తిరిగివచ్చిన తారా సింగ్ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాడనేది ఈ సినిమా కథన్నారు. థియేట్రికల్ రిలీజ్సక్సెస్ తర్వాత 18న సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్న 'గదర్ 2' ప్రేక్షకులకు అదిరిపోయే వినోదాన్ని పంచడానికి సిద్ధమైందన్నారు.తెలుగు ప్రీమియర్గా ప్రసారం కానున్నబాలీవుడ్ బ్లాక్ బస్టర్ సినిమా గదర్ 2ని జీ తెలుగు వేదికగా ఈ వారాంతంలో వీక్షకులందరూ మిస్సవకుండా వీక్షించాలన్నారు.

## పలమనేరు శ్రీ చైతన్య పాఠశాలలో అక్షరాభ్యాస మహోత్సవం

విశాలాంధ్ర - పలమనేరు : పట్టణం లోని శ్రీ చైతన్య టెక్ నో పాఠశాలలో బుధవారం అక్షరాభ్యాస మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏజీఎం జి.సురేష్ మరియు ఆర్ ఐ చక్రధర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అనంతరం ఏజీఎం జి. సురేష్ మాట్లాడుతూ, వసంత పంచమి విశిష్టతను తెలియజేశారు.సరస్వతీ దేవిని మాఘ పంచమినాడు శ్రీ పంచమి పేరిట ఆరాధిస్తారు. అమ్మదగ్గర అక్షరాభ్యాసం చేయిస్తే పిల్లలు జ్ఞాన రాసులు అవుతారు అన్నారు.సరస్వతి ఆరాధన వల్ల వాక్శుద్ధి పొందుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వి. సుభాని మరియు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనారు.

## డీఎస్పీగా ఉమామహేశ్వర్ రెడ్డి బాధ్యతలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి డిఎస్పీగా బుధవారం ఉమామహేశ్వర్ రెడ్డి బాధ్యతల స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా గుంటూరు వెస్ట్ లో పనిచేస్తున్న ఈయన శ్రీకాళహస్తి డీఎస్పీగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు సక్రమంగా అందేలా చూడండి

విశాలాంధ్ర- సత్యవేడు: ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు ప్రతి నెల సక్రమంగా వేతనాలు అందేలా చూడాలని సిఐటియు సత్యవేడు డివిజన్ కార్యదర్శి రమేష్ కోరారు. వేతనాలు అందకపోవడంపై బుధవారం స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల ప్రాంగణంలో సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ కార్మికుల పలువురు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు అందలేదన్నారు. అలాగే ప్రభుత్వ నిబంధనల మేరకు కార్మికులకు సంబంధించిన పిఎఫ్ ఖాతాలో సంబంధిత పారిశుద్ధ ఏజెన్సీ సొమ్మును జమ చేయడం లేదని ఆయన ఆరోపించారు. పరిశు భ్రతకు సంబంధించి అవసరమైన పనిముట్లను, యూనిఫామ్ దుస్తులను ఇవ్వడం లేదన్నారు మూడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో పారిశుద్ధ కార్మికులకు ఇబ్బందులు ఏర్పడుతున్నా యన్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు దీనిపై స్పందించి పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తదనంతరం పారిశుద్ధ్య కార్మికులు వారి డిమాండ్లపై వినతి పత్రాన్ని వైద్యులకు సమర్పించారు. సంబంధిత ఏజెన్సీ ప్రతినిధులతో మాట్లాడి సమస్యను పరిష్కరిం చడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సత్యవేడు శానిటర్ వర్కర్స్ చిలకమ్మ, బ్యూలా, శాంతి, నేత, మిరియమ్మ, దేవా, సోము, సిఐటియు కార్యకర్తలు, యువజన సంఘం నాయకుడు టి. మురళి పాల్గొన్నారు.

## కేరళ తరహాలో రుణ ఉపశమన చట్టం తీసుకురావాలి:సిపిఐ

విశాలాంధ్ర- సత్యవేడు: రైతులకు కేరళ తరహాలో రుణఉపశమనం చట్టం తీసుకురావాలని వరదయ్యపాలెం సిపిఐ మండల కార్యదర్శి తరుణ్ కుమార్ కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ 16న చేపట్టనున్న భారత్ బంద్ నిర్వహణపై బుధవారం సత్యవేడు సిపిఎం కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి తరుణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో కూలీలకు 200 రోజులు పని దినాలుగా కల్పించాలన్నారు. రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా సమగ్ర పంటల బీమా పథకాన్ని అమల్లోకి తీసుకురావాలన్నారు. సిఐటియు సత్యవేడు నియోజకవర్గ డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ రైతుల ప్రయోజనం తూట్లు పొడిచే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ సంస్థలకు ధారాదత్తం చేయడంలో ప్రభుత్వం ముందుంది అన్నారు. ఈనెల 16వ తేదీన చేపట్టనున్న గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయడానికి అన్ని వర్గాల వారు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చంద్రబాబు, మునిచంద్ర, సిఐటియు నాయకులు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ప్రేమను నిర్వచించలేం: దేరంగుల శ్రీధర్

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: అపరూపమైన అమ్మ ప్రేమను నిర్వచించ లేమని విశ్వభారతి ఇంగ్లీషు మీడియం పాఠశాల ప్రధానోపా ధ్యాయులు దేరంగుల శ్రీధర్ అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని విశ్వభారతి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో బుధవారం 'అమ్మకు వందనం' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు తమ తల్లులకు పాదపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేరంగుల శ్రీధర్ మాట్లాడుతూ అమ్మ దైవంతో సమానమన్నారు. అమ్మప్రేమలో ఉన్న అనుభూతి ఎందులో ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంటు దేరంగుల శోభ, ఉపాధ్యాయులు వీరాస్వామి, నూర్జహాన్, సుధాకర, మునిరత్నం, రమేష్, సమీఉల్లా, లలిని కుమార్, జ్యోతి పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి అక్షరాభ్యాసం

విశాలాంధ్ర-చౌడేపల్లి : వసంత పంచమి సందర్భంగా మండలం లోని షిరిడి సాయి విజయవాణి పాఠశాల నందు ఉపాధ్యాయురాలు మౌనిక చేతుల మీదుగా పిల్లల చేత అక్షరా భ్యాసం చేయించారు. ఈ సందర్భముగా మౌనిక మాట్లాడుతూ వసంత పంచమి అనగా చదువుల తల్లి సరస్వతీ దేవి పుట్టిన రోజని, ఈ రోజున అక్షరాభ్యాసం చేసుకున్న పిల్లలకు ఎల్లవేలలా సరస్వతీ దేవి కటాక్షం లభిస్తుందని, బాగా చదువుకుని వారి గ్రామాలకు ,తల్లి దండ్రులకు ,దేశానికి మంచిపేరు తెస్తారని ఆవిడ అన్నారు. ఈ కార్యక్రమం లో పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో ప్లాంట్ గది నిర్మాణం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : మండలంలోని కమ్మకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధ వారం కమ్మకండ్రిగ మాజీ సర్పంచ్ తమ తల్లి కాకర్ల లక్ష్మమ్మ జ్ఞాపకార్థం సొంత నిధులతో వాటర్ ప్లాంట్ను ఉప సర్పంచ్ వేణుగోపాల్ తన తండ్రి కాకర్ల లంబోధర నాయుడు చేతులు మీదుగా ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమిటీ చైర్మన్ బాదూరు బాలయ్య కోరిక మేరకు తల్లి తండ్రుల రుణం తీర్చుకునేందుకు భవిష్యత్తు లో విద్యార్థుల కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం తోపాటు నిరంతరం విద్యార్థుల కోసం సౌకర్యార్థం మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాకర్ల కావ్య, ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు ఢిల్లీ రాణీ భానుకుమార్ రెడ్డి, మండల వైసీపీ కోఆర్డినేటర్ ఎర్రబల్ల చంద్రశేఖర్ రెడ్డి, గ్రామస్తులు అర్జున నాయుడు, అబ్బూరి దేవరాజులు నాయుడు, చిరంజీవి నాయుడు, ప్రధానోపాధ్యాయులు ఐ వెంకట్రామయ్య, ఉపాధ్యాయులు కృష్ణార్జునరెడ్డి, శ్రీనివాసులు, రాజశేఖర్ రెడ్డి, ఉమామహేశ్వరరావు, విశ్వనాథ రెడ్డి, స్వయంప్రభ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేటలో రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు

### సైబర్ నేరగాళ్ల బారిన పడకండి

విశాలాంధ్ర - సూళ్ళూరుపేట : సూళ్లూరుపేటలో సైబర్ కేటు గాళ్లు రెచ్చిపోతున్నారు గత రెండు రోజులుగా ఆన్లైన్లో అందరికీ ఫోన్లు చేస్తూ మున్సిపాలిటీకి చెల్లించ వలసిన నీటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, ఇంటి పన్నులు చెల్లించవలసిందిగా బెదిరిస్తూ అమాయక ప్రజలపై ఒత్తిడి తేవడంతో భయంతో వేలాది రూపాయలు వారు చెప్పిన దొంగ అకౌంట్ నంబర్కి ఫోన్పే రూపంలో చెల్లించారు. తీరా మోసపోయి లబో దిబో అంటూ మునిసిపల్ అధికారులను సంప్రదించగా అది మోసమని తెలిసి బోరున విలపిసు న్నారు. దీనితో అప్రమత్తమైన మునిసిపల్ కమీషనర్ ఎవ్వరూ మోసగాళ్ళు ఉచ్చులో పడుద్దని పట్టణ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని దుకాణదారులకు షాపులకు మరి యు ప్రజలకు మీరు ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్సులు, షాపు రూము రెంట్లు కట్టవలసినదిగా పురపాలక సంఘం వారు తెలియజేసిన దానిని అదునుగా తీసుకుని గోపాల్ రెడ్డి అను ఫోన్ నెంబర్. 9391717856 నుంచి మరియు వేరే ఇతర ఫోన్ నెంబర్ల నుంచి మీరు డబ్బులు నాకు ఫోన్ పే చేయండి అని చాలామంది దగ్గర డబ్బులు వసూలు చేయుటకు ప్రయత్నించుచున్నట్లు గుర్తించారు. ఎట్టి పరిస్థితులలోనూ పురపాలక సంఘమునకు కట్టవలసిన పన్నులు తెలియని వారి ఫోన్ నెంబర్లకు పంపవద్దని వారి నుండి వచ్చు ఎటువంటి లింకుల పైన క్లిక్ చేయవద్దని ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా పురపాలక సంఘ మునకు చెల్లించాల్సిన పన్నులు స్వయంగా పురపాలక సంఘము నందలి క్యాష్ కౌంటర్ నందు కానీ పురపాలక సంఘము నందు పనిచేయుచున్న మీకు తెలిసిన సిబ్బంది వారికి కానీ లేదా వారి ప్రభుత్వము వారి వెబ్సైట్ నందు గాని మాత్రమే చెల్లించవలసిందిగా కోరారు.

## జేబీఎన్పీ కో-ఆర్డినేటర్గా నిరంజన్ రెడ్డి

విశాలాంధ్ర- తొట్టంబేడు: జై భారత్ నేషనల్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గా తొట్టంబేడు మండలం పెద్దకన్నలి గ్రామానికి చెందిన రొమ్మాల నిరంజన్ రెడ్డి నియమితులయ్యారు. జేబీఎన్పీ అధినేత వి.వి లక్ష్మీనారాయణ విజయవాడలో బుధవారం ఆ మేరకు నిరంజన్ రెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. నిరంజన్ రెడ్డి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి జై భారత్ నేషనల్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తారని తెలిపారు. నిరంజన్ రెడ్డికి జై భారత్ నేషనల్ పార్టీ కో-ఆర్డినేటర్ గా పదవి దక్కడంపై పలువురు అభినందించారు.

## తొండవాడలో నూతన గృహప్రవేశం

### హాజరైన పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: తొండ వాడలో సిద్దారెడ్డి గారి భాస్కర్ రెడ్డి, హేమలత దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి బుధవారం ఉదయం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు దంపతులు ఘనంగా స్వాగతం పలికారు. గణపతి పూజ, సత్యనారాయణ వ్రతం కార్యక్రమంలో పులివర్తి సుధారెడ్డి పాల్గొన్నారు. దంపతులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొండవాడ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా సామూహిక అక్షరాభ్యాసం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వసంత పంచమిని పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలోని గురుదక్షిణామూర్తి సన్నిధిలో బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. జన్మనిచ్చిన తల్లి ఒడిలో నుంచి చదువుల తల్లి సరస్వతి ఒడిలోకి పయనించడానికే ఈ వసంత పంచమి కార్యక్రమం నిర్వహిస్తామని ధర్మకర్తల మండలి అధ్యక్షు లు అంజూరు తారక శ్రీనివాసులు ఈ సందర్భంగా చెప్పారు. అక్షరాభ్యాసం సవ్యంగా జరిగితే పిల్లల భవిష్యత్తు చాలా అద్భుతంగా ఉంటుందన్నారు. పిల్లలందరికీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి చల్లని దీవెన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, అధికారులు పాల్గొన్నారు.

## అనుబంధ ఆలయాల అభివృద్ధి పనులకు భూమిపూజ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ శ్రీకాళహస్తిలో శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి అనుబం ధంగా ఉన్న ఆలయాల అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమాలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి శాసన సభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి బుధవారం పలు పనులకు భూమిపూజ చేశారు. ఏడుగంగల ఆలయ ఆధునీకరణ కోసం రూ.38లక్షలు, కుమార స్వామి ఆలయ ఆధునీకరణ మహా మండపం నిర్మాణ పనులు రూ.2.90కోట్లు, ద్రౌపదీ సమేత ధర్మరాజుస్వామి ఆలయ ప్రాంగణంలో రూ.70లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, మండలి సభ్యులు మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ్, రమాప్రభ, కొండూరు సునీత, లక్ష్మి, పసల సుమతి, ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు చింతమణి పాండు, శ్రీదేవి, ఆలయ ఈఈ నూక రత్నం, డీఈ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయూ డివిజన్లో శ్రీకాళహస్తి నాయకులకు ప్రాముఖ్యత

### జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా పెరిమిడి దేవేంద్ర



విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఎస్టీయూ తిరుపతి జిల్లా కార్యవర్గంలో శ్రీకాళహస్తి డివిజన్ఉపాధ్యాయులకు ప్రాముఖ్యత లభించింది. జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా పెరిమిడి దేవేంద్ర (బిఎన్ కండ్రిగ), అసోసియేట్ అధ్యక్షులుగా శేషయ్య (వరదయ్యపాళెం), మద్దూ రు లక్ష్మయ్య (బిఎన్ కండ్రిగ), గుమ్మడి మురళీ (బిఎన్.కండ్రిగ), ఉపాధ్యా యులు తొండు కృష్ణయ్య(తొట్టంబేడు), శ్రీనివాసులు (శ్రీకాళ హస్తి) కార్యదర్శులుగా చింతపూడి శారదమ్మ(బి.ఎన్. కండ్రిగ) , చంద్రశేఖర్ (కెవిబిపురం), మైనార్టీ కన్వీనర్గా ఎం. ముజీబ్ (వరదయ్యపాళెం), ఆర్థిక కమిటీ సభ్యులుగా శ్యాంసుందర్ (వరదయ్యపాళెం), సిపిఎస్ కన్వీనర్గా శ్రీహరి (కెవిబిపురం), సాంస్కృతిక కమిటీ కన్వీనర్గా పోలూరు జగన్నాథం(బిఎన్ కండ్రిగ), రాష్ట్ర కౌన్సిలర్గా యువశ్రీ మురళీకి ఎంపికయ్యారు. ఎస్టీయూ డివిజన్లో శ్రీకాళహస్తి డివిజనికి ప్రాముఖ్యత ఇచ్చినందుకు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ధన్యవాదాలు తెలిపారు.

# పుల్వామా దాడి జవాన్లకు ఘనంగా నివాళులు

**విశాలాంధ్ర - గూడూరు :** పుల్వామా దాడిలో వీరమరణం పొందిన జవాన్లకు బుధవారం గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ మాట్లాడుతూ2019 లో జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో పుల్వామా జిల్లాలో ప్రయాణిస్తున్న సైనికుల కాన్వాయ్ పై జైషే మమ్మద్ ఉగ్రవాదులు మందుపాతర పెట్టి 44 మంది సైనిక వీరులను బలితీసుకున్నారు.పాకిస్తాన్ పిరికిపంద తనానికి భారత్ భయపడదని మీరు ఒక్క సైనికుని చంపితే 100 మంది సైనికులు భారత దేశం నుండి దేశం కోసం పనిచేయడానికి వస్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా ఫిబ్రవరి 14వ తేదీన పుల్వామా దాడిలో చనిపోయిన వీర సైనికులకి నివాళులర్పించడం జరుగుతుందని తెలిపారు. అలాగే దామోదరం సంజీవయ్యకు నివాళులర్పించారు. రెండుసార్లు కేంద్ర మంత్రిగా, రాష్ట్ర ముఖ్యమంత్రి గా పనిచేసిన దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. పదవి ప్రజలకు జవాబుదారిగా ఉండడమని నిరూపించిన దామోదరం సంజీవయ్య చిరస్మరనియుడన్నారు. ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఓసీ మోహన్, పట్టణాధ్యక్షులు ఇంద్రవర్ధన్, స్వరూప్, మనోజ్ కుమార్, అవినాష్, సాయి, శివ, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరుకు చేరిన కాశ్మీర్ - కన్యాకుమారి సైకిల్ యాత్ర

**విశాలాంధ్ర - గూడూరు :** మహిళల ఆరోగ్య సమస్యల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు శివాని చోప్రా చేపట్టిన సైకిల్ యాత్ర బుధవారం గూడూరుకు చేరుకుంది. గూడూరు పట్టణంలోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలకు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేస్తున్న శివాని చోప్రా విచ్చేశారు. ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్ విల్ క్లబ్ సభ్యులు ఆమెకు స్వాగతం పలికారు. సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ రోహిణి మాట్లాడుతూ మహిళల నెలసరి రుతుక్రమణ సమస్యల నివారణకు శివాని చోప్రా సైకిల్ యాత్ర చేస్తూ అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విష్ణు వందన, స్నేహలత రెడ్డి, శశిరేఖ, లక్ష్మి, తనూజా తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

**విశాలాంధ్ర - గూడూరు :** గూడూరు పట్టణంలోని సరస్వతి శిశు మందిరంలో వసంత పంచమి సందర్భంగా ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులతో బుధవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ నిర్వాహకులు విష్ణు వందన మాట్లాడుతూ సరస్వతి దేవి పుట్టినరోజు సందర్భంగా చిన్నారులతో అక్షరాభ్యాసం నిర్వహిం చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిణి, జమున, స్నేహలత రెడ్డి, శశిరేఖ, లక్ష్మి, జయ జ్యోతి పాల్గొన్నారు.

# టీటీడీ రిటైర్డ్ ఉద్యోగులతో భూమన అభినయ్ ఆత్మీయసమావేశం

**విశాలాంధ్ర - తిరుపతి సిటీ:** తిరుపతి ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి భూమన అభినయ రెడ్డి బుధవారం టీటీడీ రిటైర్డ్ ఉద్యోగులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మేరకు బైరాగిపట్టెడ లో నిర్వహించిన సమావేశంలో అభినయ్ మాట్లాడుతూ టీటీడీ ఉద్యోగుల ఇళ్ల స్థలాల కోసం 300ఎకరాలు, రిటైర్డ్ ఉద్యోగులు సహా 4వేల మంది కోసం 350ఎకరాల్లో స్థలాలు కేటాయించాం అన్నారు. ఇప్పుడు దాదాపు 9వేల మంది ఉద్యోగుల సొంత ఇంటి స్థలం కోరిక నెరవేర్చాం అని, కాంట్రాక్టు, మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులకు 5వేల రూపాయల జీతం పెంచామని తెలిపారు. వీరితో పాటు కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు వారి సర్వీసును బట్టి వేతనాలు పెంచడమే కాకుండా వారి కుటుంబ సభ్యులకు టీటీడీ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం, స్వామివారి దర్శనం, రాయితీ లడ్డూ, గుర్తింపుకార్డు అందిస్తున్నాం అన్నారు. దురదృష్టవశాత్తు ఉద్యోగులు అకాలమరణం చెందితే వారి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షలు నష్టపరిహారం చెల్లించేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. నగరాభివృద్ధిలో భాగంగా తిరుపతి నగరంలో ఎన్నడూ లేనివిధంగా మాస్టర్ ప్లాన్ రోడ్లు, ఫ్రీలెఫ్టు రోడ్లు, స్లిప్వే రోడ్లు, నగర సుందరీకరణ పెద్ద ఎత్తున ప్రభుత్వ సహకారంతో చేయగలిగామన్నారు.భవిష్యత్తులో తిరుపతికి ఐటి ఇండస్ట్రీ తీసుకొచ్చేలా ప్రణాళికలు తయారు చేస్తున్నామని, నేరరహిత నగరంగా, నగరం లో చిన్న అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి 4000 సిసి కెమెరాలు అమర్చాలని ప్రణాళికలు రుపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఇన్ని మంచి పనులు చేసిన మాకు రానున్న రోజుల్లో మీఅందరి మద్దతు ఉంటుందని ఆశిస్తున్నానని అభినయ్ ఆశాభావం వ్యక్తంచేశారు.

# విజేత పాఠశాలలో ఘనంగా వసంత పంచమి

**విశాలాంధ్ర - శ్రీకాళహస్తి :** విజేత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వసంత పంచమిని బుధవారం ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమంలో భాగంగా సరస్వతి దేవి పూజ నిర్వహించి వేద పండితులు విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థులకు పండుగ ప్రాముఖ్యతను పాఠశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి వివరించారు. తదుపరి పదవ తరగతి పరీక్షకు హాజరు కాబోయే విద్యార్థులను కూడా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామ్ ఉమా సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోదీ దేశాన్ని, జగన్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు

### కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పరిమళ వెంకటేశ్వరరావు

**విశాలాంధ్ర - గూడూరు :** మోదీ దేశాన్ని, జగన్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పరిమళ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని అశోక్ నగర్, గమళ్లపాలెం, నవాజుకట్ట, పీఎస్ఆర్ పార్కు ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్, ప్రియాంక, షర్మిల నేతృత్వంలో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు. ఎన్డీఏ పాలనలో దేశంలో నిత్యావసర వస్తువులు, పెట్రో, డీజిల్ ధరలు విపరీతంగా పెంచేయడంతో పేదలు, సామాన్యుల బతుకులు భారమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందన్నారు. యూపీఏ ప్రభుత్వం జీడీపీ శాతాన్ని పెంచితే ఎన్డీయే పాలనలో జీడీపీ తగ్గిపోయిందన్నారు. రాష్ట్రంలోని వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు బీజేపీకి తొత్తులుగా మారాయన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. రానున్న ఎన్నికలలో గూడూరు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఆమరపు సతీష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాలి

### మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశం సంధ్యారాణి పిలుపు

**విశాలాంధ్ర - గూడూరు :** వైసీపీఅరాచక పాలనకు చమరగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశం సంధ్యారాణి అన్నారు. బుధవారం బాబు షూరిటి %--% భవిష్యత్ కి గ్యారంటీ కార్యక్రమంలో బాగంగా పట్టణంలోని 7వ వార్డులో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరాచక పాలనను వివరించారు. నవరత్నాల పేరుతో వైకాపా ప్రభుత్వం అందరిని మోసం చేసిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడును సీఎం చేసుకోవాలన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గూడూరు నియోజకవర్గంలో స్థానికంగా ఉండే నాయకుడు పాశం సునీల్ కుమార్ ను గెలిపించుకుంటే ప్రజలకు ఎటువంటి సమస్యలు ఎదురైనా ముందుండి పరిష్కరిస్తారన్నారు. మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అధికారంలో ఉన్నా, లేకున్ని ఐదేళ్లుగా ప్రజలందరికీ అందుబాటులో ఉన్నారని గుర్తుచేశారు. అంతకుముందు స్థానిక వార్డు నాయకులు తూపిలి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్లు తూపిలి ప్రకాష్, పిండి రాజ్యలక్ష్మి, అరవ శ్రీనివాసులు, పూడి సురేష్, అల్లూరు పార్ధ సారధి, చిల్లకూరు రవికుమార్, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పట్టణం అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, అరికట్ల మస్తాన్ నాయుడు, పచ్చవ నరసింహ నాయుడు, ఎన్. నరసింహులు, యదనపర్తి జనార్ధన్ రెడ్డి, గాయం రమణయ్య, ఏసుపాక పెంచలయ్య, అమరయ్య నాయుడు, మహిళలు గుండాల లీలావతి, మట్టం శ్రావణి రెడ్డి, గుండాల బారతి, సుధ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుప్పం నియోజక వర్గానికి హంద్రీ- నీవా ద్వారా నీరు అందిస్తాం: ఎంపి

## పలమనేరు పట్టణంలో 4 వ విడత ద్వారా 6,732 మంది ఎస్ హెచ్ జి లకు రూ.7,71,47,602 ల పంపిణీ

## పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్న ముఖ్యమంత్రి : చిత్తూరు ఎం పి

## నియోజకవర్గం లోని ప్రతి గడపకు వెళ్ళి ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నాం: ఎమ్మెల్యే

**విశాలాంధ్ర -పలమనేరు :** ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తున్నారని రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి తెలిపారు. బుధవారం పలమనేరు పట్టణంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో నిర్వహించిన 4 విడత వైయస్ఆర్ ఆసరా కార్యక్రమానికి ముఖ్య అతిథి గా రాజంపేట ఎంపి విచ్చేయగా చిత్తూరు ఎంపి ఎన్. రెడ్డెప్ప, ఎం ఎల్ సి భరత్, పలమనేరు ఎం ఎల్ ఏ వెంకటె గౌడ్ లు లబ్ధిదారులకు మెగా చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మహిళలను ఉద్దేశించి రాజంపేట ఎంపి మిథున్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రంలో ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. వైయస్ఆర్ ఆసరా క్రింద పలమనేరు పట్టణంలోని 6,732 మంది ఎస్హెచ్జి మహిళలకు సంబంధించి మొత్తం రూ.30.85 కోట్లు రుణాలు కాగా గతంలో మూడు విడతలలో రూ.23.14 కోట్లు జమ చేయగా, 4వ విడతలో రూ.7.71 కోట్ల నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు. చిత్తూరు ఎంపి ఎన్. రెడ్డెప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదల సంక్షేమం కొరకు నవరత్నాల ద్వారా పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. పలమనేరు ఎంఎల్ఏ వెంకటెగౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా మహిళలను ఋణ విముక్తులను చేసే దిశగా అడుగులు వేసి వైయస్ఆర్ ఆసరా ద్వారా 4 విడతలలో డ్వాక్రా రుణాలను చెల్లిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో పలమనేరు,కుప్పం మున్సిపల్ ఛైర్మన్లు చాముండేశ్వరి, డా.సుధీర్, పలమనేరు మున్సిపల్ వైస్ ఛైర్మన్లు రవి, గుల్జార్, పలమనేరు ఆర్డిఓ మనోజ్ రెడ్డి, కమిషనర్ రమణారెడ్డి, మెప్మా పిడి రాధమ్మ, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# పి.కొత్తకోట ఎస్సీ ప్రభుత్వ బాలుర హాస్టల్ వార్డెన్ సస్పెండ్

**విశాలాంధ్ర -చిత్తూరు:** పూతలపట్టు మండలం పి. కొత్తకోట యస్.సి ప్రభుత్వ బాలుర హాస్టల్ వార్డెన్ సురేష్ ను సస్పెండ్ చేసినట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. పి కొత్తకోట ఎస్సీ హాస్టల్ వార్డెన్పై పలు ఫిర్యాదులు జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్కు అందడంతో దీనిపై సమగ్రంగా విచారించి నివేదిక ఇవ్వాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని రాజ్యలక్ష్మిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లా ఎస్సీ సంక్షేమం సాధికారత అధికారి రాజ్యలక్ష్మి పి. కొత్తకోట ఎస్సీ ప్రభుత్వ బాలుర వసతి గృహాంను తనిఖీ చేసి విద్యార్థులను విచారించగా మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని , వార్డెన్ సురేష్ బాలుర వసతి గృహమునకు సరిగా విధులకు హాజరు కావడం లేదని ,మరుగుదొడ్లు కూడా సరిగా లేవు అని వాచ్ మెన్ కూడా వార్డెన్ సక్రమంగా , విధులు హాజరు కావడంలేదని తెలపడంతో దీనిపై కలెక్టర్ నివేదించగా కలెక్టర్ ఆదేశాల మేరకు హాస్టల్ వార్డెన్ను విధులను నుంచి సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

# రహదారి నియమాలు పాటిద్దాం:ఎంవిఐ

**విశాలాంధ్ర-తొట్టంబేడు:** వాహన చోదకులు ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు పాటించాలని శ్రీకాళహస్తి మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ దామోదర్ నాయుడు సూచించారు. శ్రీకాళహస్తి ఆర్టీసీ గ్యారేజీలో బుధవారం రహదారి భద్రత మాసోత్సవాల ముగింపు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దామోదర్ నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన చోదకులు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం చాలా ప్రమాదకరమన్నారు. అతివేగంగా వాహనాలు నడపకూడదన్నారు. వాహన చోదకులు ప్రతి ఒక్కరూ రోడ్డు నియయాలు పాటిస్తే ప్రమాదాలు చాలా వరకు అరికట్టవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం ఉత్తమ డ్రైవర్లు అయిన జి.వెంకటేశ్వర్లు, జీవీ సుబ్బయ్య, డి.నాగరాజును సన్మానించడంతో పాటు వారికి నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజరు రాజవర్ధన్ రెడ్డి, గ్యారేజ్ ఎంఎఫ్ చక్రవర్తి, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ యూనియన్ నాయకులు, గ్యారేజీ, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్పీకి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శుభాకాంక్షలు

**విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ :** నారాయణ వనం మండలం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ ను సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు రెండు రోజులు క్రితం మల్లికా గార్గ్ తిరుపతి జిల్లా నూతన ఎస్పీ గా భాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం తిరుపతి లోని ఎస్పీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదిమూలం ఎస్పీ మల్లికా గార్గ్ను కలిసి పుష్పగుచ్చం అందించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సత్యవేడు నియోజకవర్గం లో శాంతి భద్రతల పరిరక్షణ పై వారు చర్చించారు.

# పోటీ అభ్యర్థులకు ప్రత్యేక బ్యాంకు అకౌంట్

## - జిల్లా ఎన్నికల అధికారి డా.లక్ష్మీశ

**విశాలాంధ్ర - తిరుపతి సిటీ:** కేంద్ర ఎన్నికల సంఘం ఉన్నతాధికారుల మార్గదర్శకాల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికలు-2024 లో పాల్గొనే అభ్యర్థుల ఎన్నికల వ్యయం కోసం ప్రత్యేక బ్యాంకు అకౌంట్, చెక్ బుక్ లను నామినేషన్ వేసే రోజు లోపు తప్పక కలిగి ఉండాలని, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో, ఈఆర్ఓలతో కలసి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ- 2024 తుది జాబితా అభ్యంతరాలపై, ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారి హోదాలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్ సూచనల మేరకు డిఆర్ఓ పెంచల కిషోర్ రాజకీయ ప్రతినిధులకు తుది ఓటర్ జాబితా ప్రచురణపై క్లైంలు, అభ్యంతరాలు, ఫార్మ్ 6, 7, 8 అనామలీలు, జంక్ క్యారెక్టర్లు తదితరాలపై వివరిం చారు. ఈ సమావేశంలో ఈఆర్ఓ రవిశంకర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తుడ వీసీ బాధ్యతలు స్వీకరణ

**విశాలాంధ్ర - తిరుపతి సిటీ:** తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ( తుడ) ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆశీర్వాదంతో తుడా ఇంచార్జ్ వైస్ ఛైర్మన్(వీసీ) గా వెంకటనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు తుడ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.తుడా వీసీగా పనిచేసిన హరికృష్ణ టీటీడీకి బదిలీపై వెళ్లారు. మంగళవారం రిలీవ్ అయ్యారు. ఈ పరిస్థితుల్లో వెంకటనారాయణ బాధ్యతలు తీసుకుని మోహిత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు అందుకున్నారు.

# భారత్ బంద్ ను విజయవంతం చేయండి

## ఏఐటీయూసీ నేతలు పిలుపు

**విశాలాంధ్ర- చిత్తూరు:** కేంద్రంలో మోడీ ప్రభుత్వం అలంబిస్తున్న రైతు కార్మిక వర్గం వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ ఈనెల 16వ తేదీ చేపట్టే భారత్ బంద్ విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నేతలు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా బుధవారం చిత్తూరులో స్కూటర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతు కర్షక కార్మిక వర్గం పిలుపుమేరకు ఫిబ్రవరి 16 వ తేదీన దేశవ్యాప్తంగా చేపట్టే పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు ఎస్. నాగరాజు దాసరి చంద్ర, సిఐటియు నాయకులు పి చైతన్య, కే .సురేంద్రన్ లు మాట్లాడుతూ కేంద్రంలో గత పది సంవత్సరాలుగా అధికారం లోఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడమే కాకుండా రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని తీవ్రంగా విమర్శించారు. రైతులకు సోమనాథ్ కమిటీ సిఫారసు మేరకు అన్ని పంటలకు సీ టు ప్లస్ ప్రకారం మద్దతు ధర చట్టం తేవాలి,కేరళ తరహాలో ఋణ ఉపశమనం చట్టాన్ని తేవాలి,లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకానికి కేంద్రం 2 లక్షల కోట్లు కేటాయిస్తూ 200 రోజులు పని కల్పించాలని, ఆహార భద్రత చట్టాన్ని పటిష్టం చేయాలి, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి, భూమి హక్కుల 27/23 ను రద్దు చేయాలి ,చుక్కల భూములు, బంజర భూములకు పట్టాలు ఇవ్వాలి, పోలవరం ప్రాజెక్టుకు నిధులు నిర్వాసి తులకు నష్టపరిహారం ఇవ్వాలి,కనీస వేతనం 26000 నిర్ణయిం చాలని, రోజు వేతనం 600 రూపాయలు పెంచాలని కడప ఉక్కు ను నిర్మించాలని, విద్యుత్ చట్టం సవరణలు బిల్లును ఉపసంహరిం చుకోవాలని, రైతులకు స్మార్ట్ మీటర్ రద్దు చేయాలి, ఆదివాసుల హక్కులను కాపాడాలి అటవీ హక్కుల చట్టం సవరణలు ఉపసంహ రించుకోవాలి, కృష్ణా జలాల పంపిణీలు కాపాడాలి రాష్ట్ర హక్కులను కాపాడాలి తదితర సమస్యల భారత్ బంద్ ను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు బైక్ ర్యాలీ మహాత్మా గాంధీ విగ్రహం నుండి ప్రకాశం హై రోడ్డు శేషా పిరాన్ వీధి, బజార్ వీధి ,మార్కెట్ చౌక్ చర్చి వీధి లో ర్యాలీ జరిగింది. ఈరోజు జరిగిన బైక్ ర్యాలీలో కార్మిక సంఘం నాయకులు రఘు, బాలాజీ రావు ,సురేష్ ,జయశంకర్ , మంజుల,ఈశ్వరన్, వినాయక,శోభన్ బాబు, పరదేశి ,చంద్రయ్య జ్యోతి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి గడ్కరితో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి భేటీ

**విశాలాంధ్ర -తిరుపతి :** నేడు ఢిల్లీలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కేంద్ర రోడ్డు రవాణా శాఖామాత్యులు నితిన్ గద్కరితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మొదటగా చెన్నై నుండి అరక్కోణం, పుత్తూరు మీదుగా రహదారి విస్తరణ గూర్చి విన్నవించిన వెంటనే స్పందించి మంజూరు చేసినందుకు ఆయనకి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే గత కొద్ది రోజులుగా పెండింగులో ఉన్న తిరుపతి ఇంట్రా మోడల్ బస్ స్టేషన్ పనులను మొదలెట్టే విధంగా ఆదేశాలు జారీ చేయాలనీ కోరారు.నాయుడుపేట సమీపంలో విన్నమల గ్రామం మీదుగా 4 లైన్ల జాతీయ రహదారి -5 వెళుతుందని ప్రస్తుతం ఇది 6 లైన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి చేయబోతున్నారని కి.మీ 57 ర్యాంపు-1 వద్ద పరిసర గ్రామాల ప్రజలు జాతీయ రహదారికి ఇరువైపులా రాకపోకలు సాగిస్తున్నారని ఇందులో వంద మందికి పైగా విద్యార్థులు పాఠశాల, హైస్కూల్ మరియు జూనియర్ కళాశాలకు ప్రయాణిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పస్తుతం నాలుగు లేన్ల జాతీయ రహదారిని 6 లైన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రమాదాల తీవ్రత మరింత పెరుగుతుందనే ఆందోళన సర్వత్రా నెలకొందని అందువలన ర్యాంప్-1 వద్ద అండర్పాస్ ఏర్పాటు చేసేందుకు వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

# విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

## -కలవగుంట భరత్ రెడ్డి

**విశాలాంధ్ర-తొట్టంబేడు:** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి కోరుకున్నారు. తొట్టంబేడు మండలం కాసరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు బాల్యం నుంచి క్రమశిక్షణ ప్రణాళిక బద్ధంగా చదివితే అనుకున్న లక్ష్యం సాధించవచ్చన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకు రావాలని కలవగుంట భరత్ రెడ్డి కోరుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించాలనే ఆశయంతో తాను ప్రతి యేటా తనవంతు సహకారం అందిస్తున్నానని ఆయన చెప్పారు. భవిష్యత్తులో కూడా ఆ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని భరత్ రెడ్డి చెప్పారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తే తన సేవకు తృప్తి లభిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాషావలీ, మహేష్ నాయుడు, కార్తీక్, రవి, రాఘవ, ధనశేఖర్, హరి, బాలాజీ, పాండు, ప్రజాపతి, శ్రావణ్, రాము, సతీష్, రమేష్, పవన్, రఘు, గోపి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.